18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 5 డిసెంబర్ 2024 | పేజీలు 10

## చంద్రప్రభ వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకరణలో సిరుల తల్లి

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన బుధవారం రాత్రి అమ్మవారు దర్బార్ కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ



వీధుల్లో విహరించి భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూరహారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. క్షీరసాగరంలో ఉద్భవించిన లక్ష్మికి చంద్రుడు సోదరుడు. పదహారు కళలతో ప్రకాశించే చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న లక్ష్మీ శ్రీనివాసులపై దేవతలు పుష్పవృష్టి కురిపిస్తారని తాళ్లపాక అన్నమాచార్యులు వర్ణించారు. అటువంటి చంద్రప్రభ వాహనంపై విహరించే తనను సేవించే భక్తులపై ఆ చల్లని తల్లి కరుణా కటాక్షాలు పుష్పవృష్టిలాగా వర్షిస్తాయి. వాహనసేవలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవోజె.శ్యామలరావు, జెఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టిక్కెట్ లేని ప్రయాణం నేరం



**ప్రభుత్వ ఆదాయం గండి కొడుతున్న వైనం**
**పట్టించుకోని రైల్వే అధికారులు**
**బియ్యం అక్రమ రవాణాకు నిలయంగా రైల్వే స్టేషన్**
**నామమాత్రపు తనిఖీలు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** టికెట్ లేని ప్రయాణం నేరం అంటూ ఎక్కడో విన్నట్టుంది కదూ... అవును ప్రతి రైల్వే స్టేషన్‌లో ఈ అనౌన్స్మెంట్ అనేది ప్రతిసారి ప్రయాణికులకు వినిపిస్తూనే ఉంటాయి. అయితే కూడా టికెట్ లేని ప్రయాణం చేస్తూనే ఉన్నారు.అటు రైల్వే అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వానికి భారీ నష్టమే వాటిల్లుతుందని పలువురు విమర్శిస్తున్నారు. కాట్పాడి నుండి తిరుపతికి ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు రైల్లో ప్రయాణం చేస్తుంటారు. అయితే కొంతమంది మాత్రమే టికెట్లు తీసుకుంటూ ప్రయాణం చేస్తున్నారు,మరి కొంత మంది అసలు టికెట్ లేకుండా ప్రయాణిస్తుంటారు. కాట్పాడినుండి తిరుపతికి మధ్యలో బొమ్మసముద్రం, 197 రామాపురం,పేయనపల్లి, సిద్దంపల్లి,చిత్తూరు, పూతలపట్టు, పాకాల, పనపాకం, ముంగిలిపట్టు, చంద్రగిరి రైల్వేస్టేషన్‌లు ఉన్నాయి. చాలామంది తమను ఎవరు పట్టుకోని ధైర్యంతోనే టికెట్ లేకుండా ప్రయాణం చేస్తున్నారు. పేయన పల్లి రైల్వే స్టేషన్ లో అయితే ప్రతిరోజు సుమారు 50 మంది ప్రయాణిస్తే అందులో 40 మంది టికెట్ లేకుండానే ప్రయాణిస్తున్నారు. దేశంలో మధ్యతరగతి వారిని భారతీయ రైల్వే వివిధ గమ్యస్థానాలకు ప్రయాణించడానికి చౌక టిక్కెట్లను అందిస్తుంది. భారతీయ రైల్వే సహాయంతో ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తున్నారు. రైలులో ప్రయాణించడానికి కొన్ని నియమాలు ఉన్నాయి. ప్రయాణించే ప్రయాణికులు దీనిని పాటించాలి. లేకపోతే మీరు రైల్వేతో జరిమానా, శిక్షకు గురవుతారు. రైల్వేలో అత్యంత ముఖ్యమైన నియమం టిక్కెట్‌తో ప్రయాణించడం. టికెట్‌లేని ప్రయాణం నేరం. ఎవరైనా ప్రయాణికుడు

మిగతా 4లో

# మంచంపట్టిన పల్లెలు

**టైఫాయిడ్, వైరల్ ఫీవర్‌తో ప్రజల బెంబేలు**
**జ్వరపీడితులతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు**
**కలుషిత నీరు, అధ్వాన పారిశుధ్ధ్యం కారణమంటున్న వైద్యులు**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని చుట్టుపక్క పల్లెల్లో గ్రామాలు, పట్టణంలో తట్టు ప్రాంత ప్రజలు మంచం పట్టాయి. వైరల్, టైఫాయిడ్, విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఏ గ్రామంలో చూసినా ఇంటికి ఒకరిద్దరు చొప్పున జ్వర బాధితులు ఉండడం తీవ్రతను తెలియజేస్తోంది. జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సీజనల్‌గా వస్తున్న జ్వరాల ప్రభావ తీవ్రత ఒకింత ప్రజలను కలవరానికి గురిచేస్తుంది. జ్వరపీడితుల్లో అధికభాగం వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వారే ఉన్నారు.

**పారిశుధ్ధ్యం అధ్వానం...**గ్రామాల్లో ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా మారింది. అనేక చోట్ల మురుగునీరు ముందుకు కదలడం లేదు. దీంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారి కంటిమీద కునుకు లేకుండా పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమ కాటు వల్ల జ్వరాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కనీసం మురుగు కాలువల్లో ఎబేట్ ద్రావణం కానీ, బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవని ప్రజలంటున్నారు. మరోపక్క గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేటికీ కాలనీల సందర్శనకు కూడా రాలేదని అంటున్నారు.

**కలుషిత నీరు...** కలుషిత తాగునీటి సమస్య ప్రజలను వేదిస్తోంది. ఏ గ్రామంలో చూసినా మంచినీటి చెరువులు కలుషిత నీటితో దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు ఫిల్టర్ బెడ్‌లు పనిచేయక పోవడం కనీసం నీటిలో బ్లీచింగ్ కోసం వినియోగించకుండా అపరిశుభ్రంగా ఉన్న నీటిని నేరుగా పంచాయతీ కొళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. చేసేది లేక ఆ నీటినే ఉపయోగిస్తున్నామని ప్రజలు చెప్తున్నారు. కలుషిత నీరు, అపారిశుధ్యంవల్లే రోగాలు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ, ఆర్థిక సంఘ నిధులతో పారిశుధ్య పనులు, క్లోరినేషన్ చేసిన

మిగతా 2లో

## ప్రకృతి వైపరీత్యాలపై జిల్లా అధికారులు ముందస్తుగా నివేదికలు సమర్పించాలి

**హెూంమంత్రి వంగలపూడి అనిత**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

విపత్తులు రాకముందే ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీచేస్తూ అప్రమత్తం చేయాలని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఆపదమిత్ర కమిటీని జిల్లాలలో ఏర్పాటు చేయాలని, జిల్లాలలో ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్‌తో చర్చించి ప్రకృతి వైపరీత్యాలపై నివేదికలు సమర్పించాలని బుధవారం సాయంత్రం మంగళగిరి సచివాలయం నుండి రాష్ట్ర హెూంమంత్రి వి.అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులు, సంబందిత అధికారులతో కలసి జిల్లా సచివాలయం నుండి హాజరయ్యారు. జిల్లాల అధికారులతో హెూంమంత్రి మాట్లాడుతూ వరదలు, విపత్తులు నివారణపై ముందుస్తు హెచ్చరికలు జారి చేయాలనీ వాటిపై జిల్లా అధికారులు సలహాలు సూచనలను కూడా తెలపాలని కోరారు. ప్రజలను అప్రమత్తం చేసి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన



బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సైక్లోన్ వల్ల అనేక ప్రాంతాలలో ప్రజలతో పాటు జివాలు కూడా వరదలలో చిక్కుకొని కొన్ని జీవాలు నీటిలో కొట్టుకొనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలోకూడా సుమారుగా 290తుపాన్ షెడ్లు పంచాయతీరాజ్ వారి ఆధ్వర్యంలో

మిగతా 2లో



## బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్‌గా షణ్ముగం

దక్షిణాది రాష్ట్రాల్లో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా : షణ్ముగం

8 లో

## జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రణాళికను సిద్ధం చేశాం

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** భూ వివాదాలను తగ్గించేలా భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 2025 జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని సిసిఎల్‌ఏ కార్యాలయం నుండి కలెక్టర్లు, జాయింట్‌కలెక్టర్‌లతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా సచివాలయం నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, డిఆర్‌ఓ మోహన్‌కుమార్,



మిగతా 2లో

# మంచం పట్టిన పల్లెలు

(మొదటిపేజీ తరువాయి)

నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

**రోగులతో కిక్కిరిస్తున్న ప్రయివేట్...** విషజ్వరాలు విస్తరిస్తుండడంతో ఎక్కడ చూసినా ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. సాధారణ జ్వరమో, విషజ్వరమో అర్థంకాని పరిస్థితి నెలకుంది. రోజుల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరుగాల్సిన పరిస్థితి ఉంది. కొందరు టెస్టుల పేరుతో రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారు.

**పారిశుధ్యం, కలుషిత నీరే కారణం...** పారిశుధ్యం లోపం, కలుషిత నీటిని తాగటం వల్లే ప్రజలు ఇలా రోగాలబారిన పడుతున్నారు. ప్రస్తుతం జ్వర బాధితులు అధికంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ఇంటి చుట్టూ, పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా, చెత్తచెదారాలు లేకుండా శుభ్రం చేసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు.

## వి రన్ ఫర్ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో శాప్, ఈగల్ నేషనల్ సర్వీస్ స్కీమ్ సహ భాగస్వామ్యంతో ఈనెల 8వ తేదీ నిర్వహించే వి రన్ ఫర్ తిరుపతి పోస్టర్‌ను వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు బుధవారం ఆవిష్కరించారు. ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యం కోసం కనీసం 30 నిమిషాల పాటు వాకింగ్, పరుగు చేపట్టాలన్నారు. ఈనెల 8వ తేదీ వి వైబ్" సంస్థ నిర్వహించే వి రన్ ఫర్ తిరుపతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో 10కేలో మొదటి మూడు విజేతకు 60 వేల బహుమతిగా నిర్వాహకులు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాఘువీణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, పరీక్షలు విభాగా డీన్ ఆచార్య కిషోర్, ఆచార్య చంద్రశేఖరయ్య, శివప్ప పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఏరియా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలి అని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అన్ని ఏరియా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల ఆసుపత్రిలో వైద్య సదుపాయాల కల్పనపై డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి సూపింటెండెంట్ల, మెడికల్ ఆఫీసర్లుతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించి, రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. తాగునీటి వసతి, ఆక్సిజన్ సరఫరా, జనరేటర్, అదనపు గదులు వంటి సదుపాయాల కొరత లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. రోగులకు చికిత్స నిమిత్తం వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు.



## ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కొణిజేటి రోశయ్య

**ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, గూడూరు కిషోర్ కుమార్**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అందరివాడని ఆర్యవైశ్య సంఘం తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు, గూడూరు కిషోర్ కుమార్ అన్నారు. మాజీముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, గూడూరు కిషోర్ కుమార్ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు, గూడూరు కిషోర్ కుమార్. బుధవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థల పాలకవర్గం సభ్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు, గూడూరు కిషోర్‌కుమార్ మాట్లాడుతూ సాధారణ స్థాయి నుంచి రాష్ట్ర ముఖ్య మంత్రిగా, రాష్ట్ర గవర్నర్ స్థాయికి ఎదిగిన మహోన్నతుడు కొణిజేటి రోశయ్య అని, ఆయన జీవితం అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ గుప్తా, వెంకటేశ్వర్లు, నారాయణ, దేవతా దిలీప్, రామ్మోహన్ పాల్గొన్నారు.



## ఎస్టీ చెల్లించే ప్రతి ఒక్కరు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** జీఎస్టీ చెల్లించే ప్రతి ఒక్కరు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని గూడూరు వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ చల్లా అరుణకుమారి అన్నారు. బుధవారం నాయుడుపేటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అరుణ కుమారి మాట్లాడుతూ జీఎస్టీ చెల్లింపులలో చాలా వరకు ఆధార్ అనుసంధానం చేసుకోలేదన్నారు. అటువంటి వారు వెంటనే ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం జీఎస్టీ చెల్లింపులలో పలు అంశా లపై వ్యాపారస్తులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సురేష్ గుప్తా, వెంకటేశ్వర్లు, నారాయణ, దేవతా దిలీప్, రామ్మోహన్, వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జిల్లా స్థాయిలో కళా ఉత్సవ్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జిల్లా స్థాయిలో కళా ఉత్సవాలు 2024-2025 ఎంపిక పోటీలు నిర్వహించినట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా డైరెక్టర్ ఆదేశాల మేరకు కళా ఉత్సవ్ 2024. 25 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు 7 కళాశాలలో వ్యక్తిగత మరియు గ్రూప్ విభాగాల్లో పోటీలు నిర్వహించి జాతి స్థాయిలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం ,తృతీయ స్థానం, పొందిన వారికి 25 వేల రూపాయలు, 20000 రూపాయలు, 15000 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు . పోటీలు నిర్వహించే ఆరు అంశాలు గాత్ర సంగీతం, వాణిజ్య సంగీతం, నృత్యం, నాటక రంగం, దృశ్యకళలు మరియు సాంప్రదాయ కథలు చెప్పడం జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేయడానికి రాష్ట్ర స్థాయిలో పోటీలు ఆరో తేదీ నిర్వహించడం, రాష్ట్రస్థాయి పోటీలకు డిసెంబర్ 6న నిర్వహించనుండగా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంట్రీలను ఎంపిక చేయడానికి గుమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో డిసెంబర్ 4 5 తేదీల్లో జిల్లా విద్యా శిక్షణ సంస్థ కార్వేటినగరం ఎంపిక పోటీలు నిర్వహించబడతాయి ఈ పోటీలకు పాల్గొనేవారు ఆసక్తి గలవారు 7780229110 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు. ఈ పోటీలకు ఎటువంటిది చెల్లించాల్సిన అవసరం లేదు, గత సంవత్సరంలో కళా ఉత్సవాల్లో బహుమతులు సాధించిన వారు ఈ పోటీలకు అనర్హులు, ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు ఉపాధ్యాయులు ద్వారా శిక్షణ పొంది ఉండాలి, జిల్లాస్థాయిలో ప్రతి అంశంలోనూ పోటీ పడరాదు. జిల్లా స్థాయిలో ప్రతి అంశంలోనూ ప్రథమ స్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. పోటీలో పాల్గొనేవారు మేకప్ పరికరాలు వారే తీసుకుని రావాలి.

## ప్రకృతి వైపరీత్యాలపై జిల్లా అధికారులు ముందస్తుగా నివేదికలు సమర్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉండేవి కానీ ఇప్పుడు అవి చాల వరకు మరమత్తులకు గురియయ్యాని తెలిపారు. స్టేట్ ఎమర్జెన్సి సెంటర్ 9 వున్నాయని అందులో ఒకటి విజయవాడలో వున్నదని తెలిపారు. సైక్లోన్ రావడానికి ఒక వారం ముందుగా సూచనలు వస్తాయి కావున తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి వారిని సంరక్షిత ప్రాంతాలకు తరలించి తగిన షెల్టను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు, జీవ రాసులకు కూడా ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోని తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ కు సంబందించిన చెరువుల ఆయకట్టులను పరిశిలించి అందులో ప్రమాదకరంగా ఉన్నవాటిని గుర్తించి వాటికీ తగిన మరమత్తులు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బందిచే తుఫాన్ ప్రాంతాలలో ముందస్తు చర్యలలో భాగంగా లోతట్టు ప్రాంతలలో వరదలు భూకంపాలు, సుడి గాలులు వచ్చే సమయం లో ప్రజలను అప్రమత్తం చేయడానికి అనువైన స్థలంలో అందరికి వినపడేలా సైరన్ ఏర్పాటు చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆపద మిత్ర కమిటీని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి గజ ఈత తెలిసిన యువకలను గుర్తించి వారిని సహాయచర్యలకు ఉపయోగించుకోవడానికి గుర్తింపు కార్డులను అందజేయాలని తెలిపారు. జిల్లా ప్రధానకేంద్రంలో తుఫాన్ వచ్చు సందర్భంలో సహాయక చర్యల నిమిత్తం ఆవసరమైన పరికరాలు (రోప్స్, జాకెట్స్) నిలువ ఉంచడానికి గిడ్డంగులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఓవర్ ఫ్లో ఉన్న కాజ్ వేలపై ఇరువైపులా రోడ్లలకు బ్యారిగేడ్స్ ఏర్పాటు చేసి ప్రజలను అటువైపు వెళ్ళకుండా అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ వల్ల వరదలు అధికంగా ప్రవహించడం తో కొన్ని చోట్ల రోడ్లు, కాజ్ వేలు దెబ్బ తిన్నాయని వాటిని పరిశిలించి తగిన సహాయక చర్యలు చెప్పట్టామని, ఓవర్ ఫ్లో ఎక్కువ ఉన్న కాజ్ వేల పై ఇరువైపులా రోడ్లలకు రోపులతో బందోబస్తు చేసామని అటువైపు ప్రజలు ఎవరు వెళ్ళకుండా స్థానిక విఆర్వో, సచివాలయ సిబ్బందిని, పోలీసు వారిని నియమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రణాళికను సిద్ధం చేశాం

(మొదటిపేజీ తరువాయి)

తహశీల్దార్‌లు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలకు ముగింపు పలికేలా రెవెన్యూ సదస్సుల నిర్వహణ ఉండాలని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించే సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి, శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా స్థాయి నుండి మండల, గ్రామా స్థాయి వరకు గల రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ముందస్తుగా ఆ గ్రామాలలో సమాచారం ఇవ్వాలని, ఆర్ఓఆర్ అడంగల్, ప్రభుత్వ భూముల రిజిష్టర్ సంబంధిత రికార్డులు అన్నింటినీ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో 782 రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. పిజిఆర్ఎస్‌లో మ్యుటేషన్, దారి సమస్యలు, రీసర్వే ద్వారా ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సిద్ధం చేయడం జరిగిందని, ప్రజా ప్రతినిధులకు కార్యక్రమ నిర్వహణపై సమాచారం అందించడం జరిగిందన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, సదస్సుల ద్వారా అందిన పిటీషన్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ఘంటసాల స్వరం అజరామజరం : ఎమ్మెల్సీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఘంటసాల వెంకటేశ్వరరావు స్వరం అజరామజరం అని ఆయన ఆలపించిన భగవద్గీత నేటికీ ప్రతి తెలుగువారింట వినపడుతూ ఉంటుందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం ఘంటసాల జయంతి ఘంటసాల అభిమానులు, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, బిజెపి సీనియర్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేప పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఘంటసాల భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన పాటల రూపంలో ఇప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని కొనియాడారు. ముఖ్యంగా ఆయన స్వరంతో ఆలపించిన భగవద్గీత ప్రతి తెలుగు వారి ఇంట నేటికీ వినపడుతుందని పేర్కొన్నారు. తెలుగు భాష ఉన్నంతకాలం ఘంటసాల పేరు కూడా చిరస్థాయిగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, ఘంటసాల గాన పీఠం విజయకుమార్, ప్రముఖ గాయకులు డాక్టర్ సోము ఉమాపతి, రాయలసీమ రంగస్థలి ప్రతినిధులు కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, చిత్తరపు హనుమంతరావు, పురోహితుడు సురేష్ స్వామి, మల్లారపు రవి ప్రసాద్, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, గణేష్, బివిఎస్ ప్రసాద్, చెన్నూరు సుబ్రహ్మణ్యం, కృష్ణారావు, పాల్గొన్నారు.



## సాంకేతిక లోపంతో ప్రయోగం వాయిదా

### నేడు 4బీ 12 గంటలకు ప్రయోగం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోట నుంచి బుదవారం 4.08 గంటలకు పిఎస్ ఎల్వి- సి-59 రాకెట్ ప్రయోగించాలని ఇస్రో ముహూర్తం ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కౌంట్ డౌన్‌లో ప్రోబో-3 ఉపగ్రహంలో సాంకేతికలోపాన్ని గుర్తించిన యూరోపియన్ శాస్త్రవేత్తలు, కౌంట్ డౌన్ సమయంలో శాటిలైట్‌లో లోపాన్ని గుర్తించారు. ఈ ప్రయోగం గురువారం 4.12 గంటలకు శ్రీహరికోట మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి తిరిగి రాకెట్ ప్రయోగం నిర్వహించనున్నట్లు ఇస్రో తెలిపింది.

## ఇంగ్లీష్ సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేసిన ఉఎధ్యాయుడు



**డక్కలి, మేజర్‌న్యూస్:** ఇటీవల SCERT వారి ఉత్తర్వులు మేరకు తిరుపతి జిల్లా విద్యా శాఖాదీకారి ఆధ్వర్యంలో డక్కిలి మండలం విద్యాశాఖ అధికారి కిల్లా వెంకటేశ్వర్లు అనుమతితో దూడల ఉపాద్యాయుడు పెంచలయ్య రీజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ఇండియాలో నవంబర్ 4 నుండి డిసెంబర్ 3 వరకు 30రోజులు ఇంగ్లీష్ భాషా సామర్థ్యములపై శిక్షణ ఇచ్చి 3 సాయంత్రం రిలీవ్ చేయడంతో 4 నుండి పాఠశాల విధులకు యధావిధిగా హాజరైనట్లు తెలిపారు. దూడల పెంచలయ్య మాట్లాడుతు గతంలో నాకు యాభై శాతం ఇంగ్లీష్ వచ్చేది ఇప్పుడు RIESI బెంగుళూరులో 30రోజులు పాటు శిక్షణ పొందినందున ఇప్పుడు దాదాపు యనబై శాతం ఇంగ్లీష్ అభ్యసించినట్లు ఆయన తెలిపారు ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు ఇంగ్లీష్ సులభంగా ఏ విధంగా బోదించాలనో అనే మెలుకువలు బెంగళూరు రీజన్ ఇన్స్టిట్యూట్ యందు నేర్పించారని నన్ను ఎన్నిక చేసి బెంగుళూరు యూనివర్సిటీ నకు పంపిన తిరుపతి జిల్లా విద్యాశాదికారికీ మరియు డక్కిలి మండల విద్యాఖాదికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## గిరిజనుల సమస్యలపై మంత్రికి వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని బంజారా జన్ సాంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు మూడే హరి చౌహన్ నాయక్ కోరారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గిరిజన సమస్యలపై వినతి అందించారు. రాష్ట్రంలోనీ గిరిజనల అభ్యున్నత, వారి అభివృద్ధి ప్రతి జిల్లాలో గిరిజన భవనం నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జరిగిన ఎన్నికల్లో కూటమి విజయానికి గిరిజనులందరూ ఐక్యతతో కృషి చేశారని మంత్రికి తెలియజేశారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖలో ఖాళీగా ఉన్న పదివేల బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై స్థానికులను స్పందించిన మంత్రి త్వరలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బ్యాక్‌లాక్ పోస్టులు భర్తీతో పాటు గిరిజన భవనాలనిర్మాణానికి సహకరిస్తానని భరోసా ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు నౌమన్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** చిత్తూరుజిల్లాలో బుధవారం జరిగిన అండర్ 17 జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలలో పెద్దపంజాణి మండలం చిన్నేపల్లి ఉర్దూ జడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న నౌమన్‌బాషా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ముక్తర్ అహ్మద్ తెలిపారు.డిసెంబర్ చివరి వారం మంగళగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో నౌమన్ భాష పాల్గొనున్నాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నౌమన్ భాషను పిడి భవాని, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## 42 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



**వాకాడు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల ఐదు నుండి జనవరి 8 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వాకాడు మండల తాసిల్దార్ రామయ్య తెలిపారు. బుధవారం వాకాడు తహశీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ సిబ్బందితో తహశీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని డిసెంబర్ నెల 5 నుండి 8 వరకు జరిగే రెవిన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించబడతాయని తాసిల్దార్ తెలిపారు. మండలంలోని 19 పంచాయితీలలో42 రెవెన్యూ గ్రామాలలోరెవెన్యూ జరుగుతాయని, భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి కోనేరు వద్ద వాహనాలు ఉంచితే కఠిన చర్యలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైష్ణవి కోనేరు వద్ద వాహనాలు నిలుపుదల చేశారు. దీని ఫలితంగా ప్రజలు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి వారి సిబ్బందితో సంబంధిత ప్రాంతంలో ఉన్న వాహనాలను తొలగించి అక్కడ నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఎవరైనా మరల ఉల్లంఘనలు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.




## దళిత ప్రొఫెసర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీలో దళిత ప్రొఫెసర్ చెంగయ్యపై దాడి చేసిన మతోన్మాద దుండగులను వెంటనే అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు తిరుపతి పట్టణ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తో పాటు జై భీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు పవర్ రామచంద్రన్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుందర యాదవ్ మరియు డి.ఎస్.పి నగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నాగుర్ పాల్గొన్నారు. రామచంద్రన్ మాట్లాడుతూ బిజెపి పరిపాలనలో ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ దళితులపైన నిరంతర దాడి చేస్తూనే ఉన్నారు ప్రభుత్వంలో ఏమాత్రం వారిపై కఠిన చర్య తీసుకోవడం లేదు. ఎందుకంటే పరిపాలనలో వాళ్ళ కొనసాగుతున్నారు. కాబట్టి ఏ అక్రమాలు ఏ దాడులు జరిపిన వారిపై చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారు నేటి పరిపాలనలో భారత రాజ్యాంగం పై దాడి జరుగుతుంది, భారత రాజ్యాంగానికి అవమానం జరుగుతుంది, భారతరాజ్యాంగంపై హింసకాండ జరుగుతుంది. రాష్ట్రంలోని ఎప్పుడు లేని విధంగా ఇప్పుడు యదేచ్ఛగా దాడులు జరగడం రాష్ట్ర పరిపాలకులకు అవమానకరం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దళితులపై ఎక్కడ దాడి జరగకుండా చర్యలు చేపట్టాలని జై భీమ్ సేన డిమాండ్ చేస్తుంది ఏకత్వంలో భిన్నత్వం భిన్నత్వంలో ఏకత్వం మతాన్ని రెచ్చగొడితే కేసు నమోదు చేయవచ్చు కులాన్ని రెచ్చగొడితే చట్టపైన చర్యలు తీసుకోవచ్చు కాబట్టి పోలీసు వ్యవస్థ వెంటనే మతోన్మాద దుండగులను ఎక్కడ ఉన్న వెతికి అరెస్టు చేయాలని జై భీమ్ సేన డిమాండ్ చేస్తుందన్నారు.

## గల్లంతైన షారుక్ మృతదేహం లభ్యం

### పోస్టుమార్టం అనంతరం జార్కండ్‌కు మృతదేహం తరలింపు



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం మల్లాం సమీపంలోని బాల చంద్రారెడ్డి ఎస్టేట్ వద్ద కొత్తగుంట చికెన్ దుకాణంలో పనిచేస్తున్న ఇద్దరు వలస కూలీలు మల్లాం వైపు వెళుతూ మోటార్ సైకిల్ తో సహా వరద ప్రవాహంలో మంగళవారం కొట్టుకుపోయి గల్లంతైన విషయం తెలిసిందే. గల్లంతైన ఇద్దరిలో మధురెడ్డి మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం గాలింపు చర్యలు చేపట్టి వెలికి తీశారు.

మంగళవారం సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టినా షారూక్ మృతదేహం లభించక పోవడంతో బుధవారం ఉదయం నుండే అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో షారూక్ మృతదేహం లభ్యమయింది.దీంతో పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్పై చిన్న బలరామయ్య తెలిపారు.కాగా షారుక్ మృతదేహాన్ని స్వగ్రామమైన జార్కండ్‌కు తరలించినట్లు కూడా ఎస్పై బలరామయ్య తెలిపారు.



## వందశాతం రైతులు ప్రకృతి వ్యసాయమే లక్ష్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని రామచంద్రపురంలోని వెలుగు ఆఫీసులో గ్రామ సంఘం లీడర్స్, బుక్ కీపర్స్ ఈసి మెంబర్స్‌కు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రకృతి వ్యసాయ విభాగం డిపిఎం షణ్ముఖం మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో చేసి పౌష్టిక ఆహారాన్ని పొందుతూ తక్కువ ఖర్చుతో రైతులు ఎక్కువ ఆదాయాన్ని పొందుతూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ ఏవిధంగా తయారు చేసుకోవాలి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిస్తున్నటువంటి ఏటిఎం, మోడల్స్ గ్రేడ్ మోడల్స్ డిఆర్‌పిఎస్ మోడల్స్‌పై పూర్తి శిక్షణ ఇస్తూ ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్స్ వారికి ప్రదర్శన రూపంలో చూపిస్తూ తయారీ విధానాన్ని క్లుప్తంగా నేర్పించడం జరుగుతుందని ఈ ట్రైనింగ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిఆర్‌పిఎస్ శోభనబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉద్యమాన్ని మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకెళ్లాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని వివరించారు. కావున గ్రామంలో ఉండేటువంటి రైతులందరూ నూటికి నూరు శాతం ప్రకృతి వ్యవసాయం చేయించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలియజేస్తూ గ్రామంలోని ప్రతి మహిళ ప్రకృతి వ్యవసాయాన్ని నూటికి నూరు శాతం చేస్తూ వారి కుటుంబ ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ప్రతి మహిళ ఒక వ్యాపారావేత్తగా ఏర్పడి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రతి మహిళా ఆలోచించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆ గ్రామంలోని సభ్యులందరూ కూడా వినియోగించుకొనేవిధంగా ఎలా ప్లాన్ చేయాలి ఈ లోకల్ మార్కెటింగ్‌ని ఎలా ముందుకు తీసుకెల్లె విషయాలపైన ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భానుమర్తి, గురుమూర్తి, దుర్వాసులు నాయుడు, విమల, జిఎన్ఎఫ్ఎఎస్, మధు, నీలమ్మ, సిసిలు, విఓఎస్ హాజరయ్యారు.

## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాని కలిసిన మాధవనాయుడు

### తిరుమలకు రావాలంటూ ఆహ్వానం



**వెంకటగిరి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుమలకు వచ్చి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఆహ్వానించినట్లు టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, అండమాన్ నికోబార్ దీవుల టీడీపీ ఇన్చార్జి వెంపటి మాధవనాయుడు తెలిపారు. బుధ వారం ఢిల్లీ వెల్లిన ఆయన విజనగరం ఎంపి అప్పల నాయుడు, రీకన్ ఇంటర్నేషనల్ చారిటుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ కలువ చంద్ర శేఖరరావులతో కలిసి లోక్‌సభ సమావేశాలు అనంతరం స్పీకర్ని మర్యాద పూర్వకంగా కలిసి వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదాలను అందచేశారు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ ఏపీలో వెలిసిన కలియుగ దైవం వెంకటేశ్వస్వామిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. ఇంకా ఆయనతో పాటు వెల్లిన విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ దేవత పైడితల్లి అమ్మవారి జాతర విశిష్టను స్పీకర్కు వివరించారు. విజయనగరంలో నిర్వహించే పైయిడి తల్లి అమ్మవారి జాతరకు హజరు కావాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## శ్రీవారిని సుప్రభాత సేవలో దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు



**తిరుమల, మేజర్ న్యూస్:** నేడు శ్రీహరి కోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్వి – సి 59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్ళనుంది. ప్రోబా – 3 రెండు ఉపగ్రహాలని అంతరిక్షంలోకి పంపనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు. ఇందులో భాగంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు. ఉదయం సుప్రభాత సేవలో ఇస్రో మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణన్, డిప్యూటీ సెక్రటరీ పద్మజ్యోతి, ప్రిన్సిపల్ సెక్రెటరీ యశోద, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు ప్రోబా -3 మిషన్లకి సంబంధించిన నమూనాలు శ్రీవారి పాదాల వద్ద ఉంచి పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం టిటిడి అధికారులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల శ్రీవారి ఆలయంలో పూజ చేసిన రెండు ఉపగ్రహాలకు సంబంధించిన నమూనాలను తీసుకువెళ్లారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో పెనమలూరు ఎమ్మెల్యే



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని కుటుంబ సమేతంగా విజయ వాడ పెనమలూరు ఎమ్మెల్యే బోడే, ప్రసాద్ బుధవారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ కోదండ పాణి చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వరాహ స్వామి విశ్రాంతి భవనం వద్ద ఉన్న దుకాణాలు, హాకర్ లైసెన్సులను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్సులను పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. దుకాణదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలు చేసి భక్తులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల, తిరుచానూరు ఆలయాలకు 13 టన్నుల కూరగాయల వితరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని మూడు టన్నుల కూరగాయలను తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వర్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తుల అన్నదానానికి ఈ కూరగాయలను ఉపయోగిస్తారు. ఈ కూరగాయల దాతలుగా ఎన్నార్ఐ యూఎస్ఏకి చెందిన సురేష్, డాక్టర్ వెంకట్ రెడ్డి బెంగళూరు ఉభయ దారులుగా వ్యవహరించారు. అలాగే కర్ణాటక రాష్ట్రం ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన నంగిలి కూరగాయల మార్కెట్‌లో 10 టన్నుల కూరగాయలను శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర పెట్రోల్ బంక్ సూరకుంట్ల మంజునాథ్, గంగాధర్, వెంకటేష్, మంజునాథ్, మిత్రబృందం కలిసి కూరగాయలను తిరుమల శ్రీవారికి పలమనేరు శ్రీవారి సేవకులైన రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కూరగాయలను తరలించారు. కూరగాయల వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమల, తిరుచానూరు దేవాలయాలకు కూరగాయల తరలించారు.

## బాల్య వివాహ దుష్పరిణామాలుపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళా శిశు మంత్రిత్వ శాఖ చేపట్టిన బాల్ వివాహముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళా అధ్యయన విభాగం కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మిట్టమీద కండ్రిగ గ్రామంలో బాల్య వివాహ దుష్పరిణామాలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన విభాగ అధిపతి ఇన్చార్జి డా.నీరజ మాట్లాడుతూ తల్లిదండ్రులు తీసుకునే నిర్ణయాలపై పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, పరిణితి లేని వయసులో వివాహం చేయడం వల్ల బాల్యాన్ని కోల్పోతారన్నారు. ఆరోగ్య సమస్యలతో పాటు, గృహహింసకు, లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండే అవకాశాలు ఉంటాయన్నారు. లింగ సమానత్వ సాధనకు, దేశ ప్రగతికి ఈ సాంఘిక దురాచారం అడ్డంకిగా ఉందని, బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు. ఈ దురాచారానికి పాల్పడిన ప్రోత్సహించిన శిక్ష అర్హులని తెలిపారు. అనంతరం, బాల్యవివాహాలను అడ్డుకొనడంలో తమవంతు కృషి చేస్తామని, తమ దృష్టికి వచ్చిన సంఘటనలను సంబంధిత అధికారులకు చెరవేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొజెక్టు మేనేజర్ నాగేశ్వర్ రావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రమేష్, మహిళా అధ్యయన కేంద్ర ప్రొఫెషనల్ అసిస్టెంట్ డా.సుచరిత, ఎస్ .హెచ్. జి లీడర్ లు, మెంబర్లు పాల్గొన్నారు.




## పునరుత్పాదక ఇంధన వనరులపై...

# పరిశోధనలను ప్రోత్సహించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు

### – ఎంపీ మద్దిల గురుమూర్తి




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన పునరుత్పాదక ఇంధన వనరులపై పరిశోధనను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి, స్థానిక సంస్థలతో కలిసి మైనార్టీ సమాజాల పరిశోధకుల భాగస్వామ్యం గురించి ఉన్నత సహకారం ఉందా, ఈ పరిశోధన ఫలితాలను గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో అమలు చేయడానికి ఉన్న ప్రణాళికలు ఏమిటి వాటి వివరాలు తెలపాలని ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం పార్లమెంటులో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ సమాధానమిస్తూ దేశంలో వివిధ రాష్ట్రాలలో పునరుత్పాదక ఇందన వనరులపై పరిశోధనలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 18 ప్రాజెక్టులకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డి.ఎస్.టి), అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎ.ఎన్.ఆర్.ఎఫ్) మరియు సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ (సీడ్) కార్యక్రమాల ద్వారా పునరుత్పాదక ఇందన రంగంలో మద్దతు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సైన్స్ మెరుగు పరచడం, సాధికారత, సమాన అవకాశాలు కల్పించడంపై మైనార్టీ సమాజాల నుండి వచ్చిన పరిశోధకులకు అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎ.ఎన్.ఆర్.ఎఫ్) మద్దతు అందించిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోన సీమ ప్రాంతంలోని ఎస్టీ మత్స్యకార సమాజం యొక్క సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి తక్కువ ధరలో ఫిష్ డ్రైయర్‌పై ప్రాజెక్ట్ చేపట్టడం జరిగినదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమ ప్రాంతంలో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి తక్కువ దరపై రాత్రి సమయంలో చేపల వేట కోసం ఉపయోగించే లాంతర్లని తయారు చేసే ప్రాజెక్ట్ కూడా చేపట్టడం జరిగినదని తెలియజేశారు. పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన పరిశోధన, అభివృద్ధి యొక్క ఫలితాలు గ్రామీణ, గిరిజన ప్రాంతాలతో సహ సమాజంలోని అన్ని వర్గాలకు, వర్క్‌షాప్‌లు, సమావేశాల ద్వారా అందరికీ తెలియజేయడం జరుగుతుందని ఈ ప్రశ్నకి సమాధానం ఇచ్చారు.

# జాతీయ క్రీడా పోటీలకు గ్రామీణ విద్యార్థుల ఎంపిక అభినందనీయం

### – రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా జట్టు ఎంపిక పోటీల నిర్వహణ సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల నుంచి రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలలో పాల్గొనే జట్టు ఎంపిక సందర్భంగా కుప్పం మండలంలోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్నట్లు చెప్పారు. పాఠశాలల స్థాయి నుంచి క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తి ని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. క్రీడలలో గెలుపు ఓటములను ఒకే విధంగా తీసుకోవాలని, ఓడిన వారు ఆత్మవిశ్వాసం తో ప్రయత్నం చేసి విజయం సాధించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో మినీ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనకు రూపొందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో క్రీడలలో పాల్గొని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.



**జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఎమ్మెల్సీ సన్మానం:** కుప్పం మండలం లోని టి.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ,రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపి, వారిని సత్కరించారు.

**రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా జట్టు ఎంపిక:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలల నుంచి రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలలో పాల్గొనే జట్టు ఎంపిక కోసం సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కాగా గుంటూరు లో జరిగే రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలలో పాల్గొనే జట్టు ఎంపిక కోసం 26 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో టి సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ మోహన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు, ఫిజికల్ డైరెక్టర్ ప్రకాశ్, ఉపాధ్యాయులు, ఉమ్మడి చిత్తూర్ జిల్లా వ్యాయామోపాధ్యాయులు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# టికెట్ లేని ప్రయాణం నేరం

(మొదటి పేజీ తరువాయి...)

టిక్కెట్టు లేకుండా ప్రయాణిస్తే అతనిపై చర్య తీసుకునే హక్కు టీటీఈకి ఉంది. ఇది కాకుండా టిక్కెట్ లేకుండా ప్రయాణించినందుకు ప్రయాణికుడికి జరిమానా విధించే హక్కు కూడా ఉంటుంది. టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా తో పాటు జైలు శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి.

**జరిమానా:** రైలులో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు టీటీఈ గుర్తించినట్లయితే జరిమానా విధించవచ్చు. ఈ పెనాల్టీ అనేది రైలు బయలుదేరే స్టేషన్‌ల నుండి టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికుడిని టీటీఈ గుర్తించిన స్టేషన్‌కు వెళ్లే ఛార్జీగా ఉంటుంది. రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 137, 138 టిక్కెట్టు లేకుండా ప్రయాణించే ప్రయాణికులపై జరిమానాలను విధించేందుకు ఈ సెక్షన్లను రూపొందించారు.టికెట్ లేకుండా ప్రయాణిస్తే రూ.250 జరిమానా విధిస్తారు. కిందకు దించవచ్చు. భారతీయ రైల్వేలో టికెట్ లేకుండా ప్రయాణించినందుకు టీటీఈ జరిమానా విధించవచ్చు. టీటీఈ అనుకుంటే టికెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికులను రైలు నుండి దింపవచ్చు. ఈ చర్య పూర్తిగా టీటీఈపై ఆధారపడి ఉంటుంది. వారు కోరుకుంటే జరిమానా విధించవచ్చు. ప్రయాణం కొనసాగించడానికి అనుమతించవచ్చు. భారతీయ రైల్వే నిబంధనల ప్రకారం టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులను గుర్తిస్తే.. ప్రారంభ స్టేషన్ నుండి ప్రయాణికుడు పట్టుకున్న స్టేషన్ వరకు ఛార్జీలు, జరిమానా వసూలు చేసిన తర్వాత కోచ్‌లో ఏదైనా ఖాళీ సీటులో కూర్చోవచ్చు.

**టీటీఈతో వాగ్వాదం వద్దు:** రైలులో టికెట్ లేకుండా ప్రయాణించే ప్రయాణికులపై వివిధ చర్యలు తీసుకునే హక్కు టీటీఈకి ఉంది. జరిమానా విధించడం రైలు నుంచి దిగడం, జనరల్ కంపార్ట్‌మెంట్‌కు బదిలీ చేయడం వంటి చర్యలు తీసుకుంటారు. అందుకే టీటీఈతో గొడవపెట్టుకోకుండా ఉండాలి. టికెట్ లేకుండా ఎందుకు ట్రైన్ ఎక్కాల్సి వచ్చిందో చెప్పాలి. పెనాల్టీ ఎంత విధిస్తారో అంత కట్టేయాలి. వాగ్వాదం పెట్టుకుంటే మీకే నష్టం.రైల్వే నిబంధనల ప్రకారం, మీరు టికెట్ లేకుండా పట్టుబడితే, టీటీఈ మీ వాదనలతో సంతృప్తి చెందకపోతే, మీకు గరిష్టంగా 6 నెలల జైలు శిక్ష, లేదా రూ. 1,000 వరకు జరిమానా విధించవచ్చు. కొన్ని సందర్భాల్లో ఈ రెండూ కూడా విధించవచ్చు. నిజానికి ప్రయాణికులు రైల్వే నిబంధనలను పాటించి టిక్కెట్లతో ప్రయాణించడం ద్వారా ఇబ్బందుల నుంచి తప్పించుకోవచ్చు.

**బియ్యం అక్రమ రవాణాకు నిలయంగా రైల్వే స్టేషన్లు:** టికెట్ లేని ప్రయాణంతోపాటు అక్రమంగా తమిళనాడు బియ్యం తరలిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారు. బస్సు తనిఖీల్లో అనేకసార్లు బియ్యం పట్టు పడుతుండనే నేపథ్యంలో అక్రమ రవాణాకు రైల్వే స్టేషన్ లు నిలయంగా మారింది. రైల్వేలో నామమాత్రంగా తనిఖీలు ఉండడంతో తమిళనాడులోని కాట్పాడి నుండి అక్రమ బియ్యాన్ని తరలిస్తూ చిత్తూరు మీదుగా వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. రోజుకు వేల టన్నుల బియ్యాన్ని మండికి తరలిస్తుంటారు. తమిళనాడులో ఒక కేజీ బియ్యం ఐదు రూపాయలు కొని ఇక్కడ సుమారు 25 రూపాయలకు అమ్ముతుంటారు. ఈ అక్రమ బియ్యంలో తరలింపులో రైల్వే సిబ్బంది వాటా కూడా ఉందని విమర్శలున్నాయి.నెల నెల తమ వాటాను ఇచ్చేస్తే మిమ్మల్ని ఏమి పట్టించుకోమని చెప్పినట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు టికెట్ లేని ప్రయాణంతోపాటు అక్రమ బియ్యం రవాణాను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుచున్నారు.



## నాస్ పరీక్షలను పరిశీలించిన ఆర్జెడి శ్యాముల్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నాస్ పరీక్ష కేంద్రాన్ని రీజనల్ జాయింట్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ శ్యాముల్ బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పిల్లలు రాస్తున్న పరీక్ష పత్రాన్ని తీసుకొని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ రవికుమార్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాలాజీ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సంస్థ కృషిలో యువతీ యువకుల భాగస్వామ్యం అవసరం

### - చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రెడ్ క్రాస్ సంస్థ కృషి లో యువతీ యువకుల భాగస్వామ్యం అవశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటి చైర్ పర్సన్ జి. విద్యాధరి పేర్కొన్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జూనియర్, యువజన రెడ్ క్రాస్ ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జే సి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటి ద్వారా రక్తదాన శిబిరాలతో పాటు, అత్యవసర వైద్య సేవలకు సహాయం చేసేలా యువతీ యువకులను చైతన్య పరచేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రత, విపత్తు నిర్వహణ, రహదారి భద్రత వంటి అంశాల పై వ్యాసరచనాలు, ప్రసంగాలు, ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల లోని విద్యార్థులను రెడ్ క్రాస్ సొసైటి లో చేర్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య సిబ్బంది సహకారం తో వైద్య ఆరోగ్య శిబిరాలు, పరీక్షలు నిర్వహించాలన్నారు. చిన్న వయసులోనే యువతలో మానవతా విలువలు, సామాజిక సేవాతత్పరత పెంపొందించేలా, సమాజానికి అవసరమైన సమయంలో తక్షణ సేవలు అందించే క్రమశిక్షణ కలిగిన యువ శక్తిని నిర్మించడం ప్రధాన ధ్యేయంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డా.ప్రభావతీ దేవి, డిఈఓ వరలక్ష్మి, జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి సహదేవ నాయుడు, యువజన రెడ్ క్రాస్ తరఫున పీ.వీ.కే.ఎన్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జీవనజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.





## చెంగాళమ్మ ను దర్శించి పూజలు చేసిన ఇస్రో చైర్మన్ సోమనాథ్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని బుధవారం ఇస్రో చైర్మన్ సోమనాథ్ దర్శించి పూజలు చేశారు. ఈ రోజు జరిగే పి. ఎస్. ఎల్వి - సి59 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ చెంగాళమ్మ కు పూజలు చేయడం జరిగింది ఈ సందర్భముగా ఆయనకు ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి ఆలయ మర్యాదలు అందజేశారు, ఇస్రో చైర్మన్ తో పాటు గ్రూప్ మేనేజర్ గోపి కృష్ణ కూడా ఉన్నారు. ఈ సందర్భముగా ఇస్రో చైర్మన్ సోమనాద్ మాట్లాడుతూ ఇస్రో ప్రయోగించి ఉన్న ఆదిత్య వంటి ఉపగ్రహాన్ని ఈ రోజు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ కోసం ప్రోబా - 3 ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ, ఇది చాలా విశిష్టమైన భారీ ఉపగ్రహ రాకెట్ ప్రయోగం. ఇది సూర్యుని పై ప్రత్యేక పరిశోధనలు చేపట్టడమే ఈ ఉపగ్రహం లక్ష్యం. వచ్చే ఏడాది మొదటి లో మానవ రహిత గగన్ యాన్ మిషన్ ప్రయోగం ఉంటుందని ఇందులో రోబోను పెట్టి పంపనున్నట్లు ఆయన తెలియజేసారు.

## హిందువులకు రక్షణ కల్పించండి

### - బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టిబాబు

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** బంగ్లాదేశ్‌దేశ్‌లో కొనసాగుతున్న మారణకాండకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నార న్నారు. ఇందులో భాగంగా బుధవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యం లో కట్టమంచి వివేకానంద స్వామి విగ్రహం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, బజరంగ్ దళ్, హిందుత్వ సంస్థలు అభిమానులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఆగస్టు నుండి కొనసాగిన విధ్వంసకాండలో లెక్కకు మించి హిందూ దేవాలయాలు, ఇస్తాం మందిరాలు ధ్వంసం అయ్యాయి. హిందూ మహిళలపై అత్యాచారాలు జరపడం, హిందూ దుకాణాలను కుటుంబాలను లూటీ చేయడం, హిందూ స్త్రీల పట్ల చెప్పలేని చూడలేని దారుణ మారణకాండను సృష్టిస్తున్నారు. ఇస్కాన్ గురువు చిన్మోయి కృష్ణ దాస్ ను దేశద్రోహం నేరం కింద అరెస్టు చేశారు. వారి తరఫున కోర్టులో వాదించడానికి ముందుకొచ్చిన అడ్వకేట్‌ను చంపేశారు. ఇలాంటి దారుణ కృత్యాలకు పాల్పడుతున్న బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులను కాపాడాలి, కృష్ణదాస్ ను వెంటనే విడుదల చేయాలి, ఐక్యరాజ్యసమితి కలగచేసుకోవాలి అనే నినాదంతో నేడు ర్యాలీ సాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాబు కిరణ్, రఘు, శివ విహెచ్పి రామ్మూర్తి, హరినాథ్, బిజెపి చిట్టిబాబు కొల్లా, బ్రహ్మానంద రెడ్డి, కొత్తూరు బాబు, కే యం కుమార్ , షణ్ముగం, గోకుల్ యాదవ్ ,సాయి ప్రతాప్ , పాండియన్ తోట పాలెం వెంకటేష్ , పూర్ణచంద్ర, ఇతర సీనియర్ నాయకులు కడియాల సురేష్, జయ కుమార్, బద్రీనాథ్, మురళి తదితరులు పాల్గొన్నారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ, బజరంగ్ దళ్, హిందుత్వ సంస్థలు అభిమానులు దాదాపు 300 మంది పాల్గొన్నారు.






## పంచమి తీర్థానికి కట్టుదిట్టమైన పటిష్ట భద్రత చర్యలు

### - పంచమి తీర్థం.. అత్యంత పవిత్రమైన రోజు
### - జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుచానూరు, మేజర్‌న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన పంచమి తీర్థం చక్ర స్నానం శ్రీ పద్మావతి అమ్మవారి మానస సరోవరం లో జరగనున్న నేపథ్యంలో భద్రతపై పోలీస్ అధికారులతో తిరుచానూరు రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు సమీక్ష నిర్వహించి, తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం శ్రీ పద్మావతి అమ్మవారి సరోవరంలో జరిగే అత్యంత ముఖ్యమైన ఘట్టం పంచమి తీర్థం, ఈ పుష్కర స్నాన ఘట్టానికి మన రాష్ట్రం నుండే కాక చుట్టుపక్కల రాష్ట్రాల నుండి కూడా అశేషంగా భక్తులు పుణ్య స్థానం ఆచరించడానికి సుదూర ప్రాంతాల నుండి ఎంతో ప్రయాసపడి వస్తారు. కాబట్టి మనం సహనంతో వారికి పుణ్య స్నానం ఆచరించే విధంగా ఈ ఏర్పాట్లు చేసే బాధ్యత పోలీసు వారమైన మనపై ఉందన్నారు. మానవసేవయే మాధవ సేవగా భావించి గత బ్రహ్మోత్సవాల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం జరిగే ఆఖరి ఘట్టంలో పకడ్బందీ వ్యూహం తో భక్తులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. ముఖ్యంగా పుష్కరిణి చుట్టూ పకడ్బందీ చర్యలతో భద్రతను ఏర్పాటు చేసుకొని, తొక్కిసలాట లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు, చిన్నపిల్లలు,మహిళలు కూడా ఎక్కువ మంది వస్తారు కావున ఆ దిశగా కూడా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దొంగ తనాలు జరగకుండా పాపిలన్, ఫేస్ డిటెక్టర్ పరికరాలతో క్రైమ్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ముక్యంగా తిరుచానూరు చుట్టుపక్కల రోడ్డు ఎంత క్లియర్ గా ఉంటే, వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉంటుందని అలాగే భక్తులకు మెరుగైన సేవలను అందించే అవకాశం ఉంటుంది. కావున తిరుచానూరు పరిసర రోడ్లపై వాహనాలు పార్కింగ్ లు, తాత్కాలికంగా షాపులు,రోడ్లపై ఉండకుండా చూడాల్సిన బాధ్యత స్టెరిలైజేషన్ పార్టీ చూసుకోవాలన్నారు. తమిళనాడు రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా అశేషంగా భక్తులు రాత్రి నుండే పుష్కర స్నానానికి తిరుచానూరుకు వస్తారు. అలాంటి వారందరికీ జడ్పీ హైస్కూల్ హోల్డింగ్ పాయింట్ వద్ద వసతి ఏర్పాట్లు టిటిడి వారు చేశారు. పుష్కర స్నానం ఆచరించడానికి వచ్చే ప్రతి భక్తుడిని డి.ఎఫ్.ఎం.డి, హెచ్.హెచ్.ఎం.డి ల ద్వారా పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాతనే హోల్డింగ్ పాయింట్ల లోపలికి అనుమతిస్తాం, అదేవిధంగా పుష్కరిణిలో స్నానమాచరించే సమయంలో ఎవరైనా ఆకతాయిలు, వెకిలి చేష్టలు చేసి భక్తులకు ఇబ్బందికరమైన వాతావరణం కలిగిస్తే అట్టివారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విధి నిర్వహణలో పోలీసులు భక్తులతో గానీ, ఇతర శాఖల సిబ్బందితో గాని సహనంతో ప్రవర్తించి, వారిని సమన్వయం చేసుకుంటూ పంచమి తీర్థం ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని ఎస్పీ ఎల్. పోలీసులకు పిలుపునిచ్చారు. తిరుపతి పట్టణ ప్రజలకు, వాహన దారులకు ఇది గమనించి పోలీస్వారికి సహకరించగలరని ఆశిస్తున్నాను. అదేవిధంగా ట్రాఫిక్ నియత్రణలో భాగంగా హోల్డింగ్ ప్రాంతానికి ముందరే పార్కింగ్ ప్రాంతాలను కూడా ఏర్పాటు చేయడం జరిగినది. పంచమి గడియలు రోజంతా ఉంటుంది కావున భక్తులు పోలీసు వారు చెప్పిన సూచనలను పాటిస్తూ దిగ్విజయంగా శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను ముగింపు చేయాలని అందుకు అందరు పోలీస్ వారికి సహకరించగలరని కోరుకుంటున్నాంమని ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, రవిమనోహరాచారి శాంతిభద్రతలు, నాగభూషణరావు నేర విభాగం, ఐ. రామకృష్ణ తిరుమల, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు విజయం విద్యార్థి ఎంపిక

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు విజయం విద్యార్థి ఎంపికైనట్లు విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5వ తేది నుండి 7వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించు సీనియర్ జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు 2024 52 కేజీల విభాగంకు బి.కామ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆర్. యస్వంత్ ఎంపికయ్యారని గత నెల నవంబర్ 9, 10వ తేదీల్లో కళ్యాణదుర్గంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలాలు 75కిలోల విభాగంలో బంగారు పథకం సాధించడం ద్వారా యస్వంత్ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు కళలను క్రీడలను నేర్పుతూ వారికీ అవసరమైన సహాయ సహకారణాలు అందిస్తున్నామని తేజో మూర్తి తెలిపారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో శారీరక మానసిక ఆనందం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనున్న యస్వంత్ కు అధ్యాపక బృందం శుభాకాంకాలు తెలిపారు.



## దోహా పట్నంలో ఎమ్మెల్యే థామస్‌కు ఎన్నారైలు సన్మానం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కత్తర్ దేశంలోని దోహా పట్నంలో జరిగిన మెడికల్ క్యాంపు కు హాజరైన ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్‌ను ఎన్నారైలు ఘనంగా సన్మానించి సత్కరించారు. మెడికల్ క్యాంపుకు హాజరైన ఎమ్మెల్యేను కత్తర్ టిడిపి ప్రెసిడెంట్ గొట్టిపాటి రమణయ్య, రమేష్, చంద్రశేఖర్ నాయుడు, సత్యనారాయణ, గోపాల రాజు, రవీంద్ర, వినోద్ తదితరులు కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఫిడే రాపిడ్ రేటింగ్ చెస్‌లో ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఫిడే రాపిడ్ రేటింగ్ చెస్ పోటీలలో క్రీడాకారులు డి.యోగ్న దీప్, డి.సాత్విక్ కృష్ణలు ప్రతిభ చాటి అంతర్జాతీయ స్థాయిని గడించారు. ఈనెల ఒకటో తేదీన అంతర్జాతీయ ఫిడే సంస్థ, అఖిల భారత చదరంగం సమాఖ్య సమైక్యంగా విడుదల చేసిన ఫిడే రాపిడ్ రేటింగ్ జాబితాలో యోగ్నదీప్ 1,480, డి.సాత్విక్ కృష్ణ 1,432 రేటింగ్ లు సాధించారు. ఈ ఇద్దరినీ కోచ్ ఆనంద మెహన్ పలువురు అభినందించారు. వారిరువురూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతం చేయండి

**– ఆర్జెడి శామ్యూల్**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని విజయ వంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆర్జెడి శామ్యూల్ ఆదేశించారు. బుధవారం కెకెవీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ను మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ లో విద్యార్థుల ప్రగతిని వివరించాలన్నారు. అలాగే ఈనెల 9 నుంచి 19 వరకు నిర్వహించనున్న సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## హిందువులపై జరుగుతున్న మారణకాండ దాడులకు నిరసనగా ర్యాలీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణ కాండదారులపై నిరసన ర్యాలీని పుంగనూరులో నిర్వహించారు. ఈ ర్యాలీ నగరి ప్యాలస్ నుండి ఎం.ఆర్. ఓ కార్యాలయం వరకు హిందూ సంఘాలు శాంతియుతరాల నిర్వహించి ఎంఆర్ఓ రాముకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇస్కాన్ స్వామీజీ చిన్మోయి కృష్ణదాస్ జీని వెంటనే విడుదల చేయాలని బంగ్లాదేశ్ హిందువుల పక్షాన యావత్ ప్రపంచం గళం విప్పాలంటూ నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో వేలాదిగా హిందువులు పాల్గొన్నారు.

## నాటు సారా స్వాధీనం... నిందితుడిఅరెస్టు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగర్ ఎక్సైజ్ పరిధిలో చిత్తూరు డివిజన్ ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు. ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ జవహర్‌బాబు ఆధ్వర్యంలో కార్వేటినగరం ప్రొబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వెదురుకుప్పం మండలం బొమ్మయపల్లి గ్రామంలో నాటు సారాయి అమ్ముచున్న కొత్తపల్లి చరణ్ రాజ్. వయస్సు 33 సంవత్సరములు, ముని కృష్ణయ్య. బొమ్మాయిపల్లి వెదురు కుప్పం మండలం అతని వద్ద.11.25. లీటర్లు నాటు సారా ఈ కలిగి ఉన్నందుకు గాను సదరు వ్యక్తిని అరెస్టు చేసి. తదుపరి విచారణ చేయు నిమిత్తం కార్వేటినగరం ప్రొవిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు అప్పగించినారు ఇకపై గ్రామాలలో నాటు సారాయి తయారీ మరియు నాటు సారాయి అమ్మకాలు మరియు నాటు సారాయి రవాణాలు చేయుట సట్టారీత్యా నేరమని తెలిపి సదరు నేరమునకు గాను సంబంధించిన విషయాలు ఈ క్రింది తెలిపిన నెంబర్లకు తెలప గలరు అని సూచించినారు 9182541299/8688122134... పై దాడులలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.జవహర్ బాబు, పృధ్వీరాజ్ ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్. ముని సుందరం. సిబ్బంది దేవప్రసాద్. రాజేష్. ఢిల్లీ బాబు. హేమాద్రి. పాల్గొన్నారు

## దెబ్బతిన్న వాకింగ్ ట్రాక్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పుంగము కట్ట పైన నిర్మించిన వాకింగ్ ట్రాక్ దెబ్బతింది.తుపాను కారణంగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో పట్టణ సుందరీకరణలో భాగంగా ఇటీవల కాలంలో పుంగమ్మ కట్ట పైన ఏర్పాటుచేసిన ట్రాక్ పక్కనున్న రాళ్లు కుంగిపోయాయి సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని వాకర్సు కోరుతున్నారు.



# ఈనెల 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు: కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల 6 నుంచి వచ్చే నెల జనవరి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని రెవిన్యూ గ్రామాలలో సదస్సులు చక్కగా నిర్వహించాలని, ప్రజలకు సంబంధించిన అన్ని రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం కొరకు ఈ వేదికను వినియోగించి సత్ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ సంబంధిత కార్యదర్శి, సిసిఎల్ఎ కమిషనర్ తదితరులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జెసి శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల యొక్క రెవెన్యూ గ్రీవెన్స్ లను నాణ్యతగా పరిష్కరించి వాటిని జీరో స్థాయికి తీసుకురావడానికి రెవెన్యూ సదస్సులు ఒక వేదికగా వినియోగించుకోవాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలతో తమ అర్జీల పరిష్కారం కోసం వచ్చే ప్రజలను పదేపదే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవద్దని సూచిస్తూ దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గ నిర్దేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రికి కలెక్టర్ వివరించారు. మంత్రి విసి అనంతరం అందరు ఆర్డీవోలు, అన్ని మండలాల తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బందితో కలెక్టర్ విసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలోని రెవెన్యూ సంబంధిత, భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో పకడ్బందీగా ప్రణాళికా బద్ధంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22Aకు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి వారికి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించాలని అన్నారు. పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ లలో సుమారు 55 శాతం రెవెన్యూ సమస్యలు ఉంటున్నాయని వాటి పరిష్కారానికి ఈ రెవెన్యూ సదస్సులు వేదిక చక్కగా ఉపయోగపడుతుందని, జిల్లాలోని 1051 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎన్జీవోలు రైతు సహకార సంఘాలు తదితర అన్ని వర్గాల వారిని ఇందులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేలా కృషి చేయాలని సూచించారు భూ ఆక్రమణలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని భూ ఆక్రమణ చట్టం ప్రకారం నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జేసి మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ వారీగా చేపట్టనున్న సదస్సుల ప్రణాళికలు సక్రమంగా ఉండేలా రెవెన్యూ డివిజన్ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఎస్డిసి లు దేవేందర్ రెడ్డి వర్చువల్ గా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, రెవెన్యూ డివిజనల్ అధికారులు రామ్మోహన్ భాను ప్రకాష్ రెడ్డి కిరణ్మయి, కలెక్టరేట్ ఎ.ఓ భారతి, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న దొడ్ల కరుణాకరరెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తుమ్మలగుంట గ్రామపంచాయతీ ఉప్పరపల్లికి చెందిన టిడిపి కార్యకర్త ముని భాస్కర్ కుమార్తె వివాహానికి తన వంతు సహాయంగా రూ.25వేల నగదు, పట్టు వస్త్రాలు అందించి టిడిపి ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. బుధవారం నగదు, వస్త్రాలును నూతన వధువు తల్లిదండ్రులకు అందజేశారు. మునిభాస్కర్ కుటుంబానికి తుమ్మలగుంట పంచాయతీ టిడిపి నాయకులు అందరం అండగా నిలిచి వారికి ఏ ఆపద వచ్చిన మేము తోడుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పార్లపల్లి భాను కుమార్ రెడ్డి, శేఖర్, నవీన్ రాయల్, అయ్యప్ప, హరి, ఉమాపతి, ముఖేష్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో పేజావర్ మఠం (ఉడిపి) మఠాధిపతి విశ్వ ప్రసన్న తీర్థ స్వామీజీ, రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాది అందజేశారు.

## సీఎం చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యేలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సివి నాయుడు. సత్రవాడ ముని రామయ్యలు బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. సందర్భంగా వారు ఒక వినతిపత్రం ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా సత్ర వాడ ప్రవీణ్ కు ఇవ్వాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం గెలుపు కొరకు ఎస్సీవి నాయుడు. మునిరామయ్య వెంకటగిరి. సత్య వేడు. శ్రీకాళహస్తి. తిరుపతి నియోజకవర్గాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాజీ శాసన సభ్యులుకు న్యాయం చేస్తామని ఆమీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోగినేని భాస్కర్ నాయుడు. బత్తల నాగభూషణ్ నాయుడు. చిరుకూరి రవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ వచ్చిందని చెప్పి చోరీ చేసిన దుండగులు..



**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పంచాయతీ రామయ్య నాయుడు కాలనీలో బుధవారం ఉదయం 11 గంటలకు శంకర నాయుడు(68) ఇంటికి ఒక గుర్తు తెలియని వ్యక్తి వచ్చి శంకర్ నాయుడుతో ఉచిత గ్యాస్ సిలిండర్ నీకు వచ్చిందని చెప్పడంతో, శంకర్ నాయుడు గ్యాస్ బుక్కు బీరువాలో ఉన్న డబ్బును తీసుకొని మెయిన్ రోడ్‌కి వెళ్లగా, అంతలో గుర్తుతెలియని వ్యక్తి బీరువాలో ఉన్న సుమారు నల్లపూసల దండ మూడున్నర సవరాలు,రెండు బంగారు గాజులు ఆరు సవరాలు,ఒక మైనర్ చైను బంగారు 10 గ్రాములు,వెండి చేతి బ్రాస్లెట్ 10 గ్రాములు పోయినట్టు బాధితుడు పేర్కొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరులోని భవిత విద్యా కేంద్రంలో ప్రపంచ వికలాగుల దినోత్సవం సందర్భంగా బుధవారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ధాత్రుత్వంతో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి,బహుమతులను,పిల్లలకు వారి తల్లిదండ్రులకు భోజనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ గోపి మాట్లాడుతూ...విద్య, వైద్యంలోనే కాకుండా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు ప్రతి సంవత్సరం అందిస్తున్న సేవలు అభినందనీయమని,వికలత్వం అనేది మనిషికే కాని,మనస్సుకు కాదని,చక్కగా చదువుకొని ప్రయోజకులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు,సనత్ కుమార్,రవూఫ్,ట్రస్ట్ సభ్యులు బాబు,ఉపాధ్యాయులు నాగరాజు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## 6 నుండి రెవెన్యూ సదస్సులు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు భూ సమస్యల పై అధికంగా పిర్యాదులు వస్తున్న నేపత్యం లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తూ 6 డిసెంబర్ 2024 నుండి 30 డిసెంబర్ 2024 వరకు ప్రతి గ్రామపంచాయతీ లో నిర్వహించాలని సూచించారు. మండలం లో రెవిన్యూ షెడ్యూల్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని 6 డిసెంబర్ 2024 న ఏ.కొత్తకోట,7 డిసెంబర్ 2024 దుర్గసముద్రం,10 డిసెంబర్ చారాల,11 డిసెంబర్ శెట్టిపేట,12 పందిళ్ళపల్లి,13 చౌడేపల్లి,17 గడ్డంవారిపల్లి,18 కొండామర్రి,వెంగళపల్లి,19 ఆమినిగుంట,20 దిగువపల్లి,21 కాగితి,24 కాటిపేరి,26 లద్దిగం,27 పుదిపట్ల,28 29ఏ చింతమాకులపల్లి,30 పెద్దయల్లకుంట్ల లో సచివాలయ ప్రాంగణం, సచివాలయాలు అందుబాటులో లేనిచోట గ్రామపంచాయతీ భవనాలలో జరుగునని తాహాశిల్దార్ తెలియజేశారు.

# వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

:మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ



**చిట్టమూరు మేజర్ న్యూస్:** వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని చిట్టమూరు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ అన్నారు. బుధవారం మండలంలోని ముక్కిడిపాలెంలో ముగ్గురు దివ్యాంగులకు చేయూత అందించారు. సొంత నిధుల నుండి ఇద్దరికి ట్రై సైకిళ్లు,మరో వికలాంగునికి అవసరమైన పనిముట్లతో పాటు పండ్లు,స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అంగవైకల్యం శరీరానికే కానీ,మనసుకు కాదన్నారు.దృఢ సంకల్పంతో ఆశయ సాధనకు అడుగులు వేస్తే అనుకున్నది సాధిస్తారన్నారు. దివ్యాంగులు తమలో ఉన్న వైకల్యాలను మరచి,తమలోని నైపుణ్యాలను, ప్రావీణ్యతను వెలికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు దువ్వూరు సాయిమౌళి రెడ్డి పాల్గొన్నారు.

# కుప్పం హార్టికల్చర్ హబ్‌లో రెండవ రోజు శిక్షణ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కుప్పం నందు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో భాగంగా ఇండో–ఇజ్రాయిల్ కూరగాయల అంటుకట్టు విధానం, సాగు విధానంలో గురించి 12 రాష్ట్రాలకు చెందిన 35 మంది అధికారులు శిక్షణ కార్యక్రమం రెండవ రోజు బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.మొదటిగా శ్రీకృష్ణ కిషోర్ అంటుకట్టు విధానము, ఉపయోగాలు గురించి వివరించారు. అందరూ అధికారులతో దాదాపు రెండు గంటలకు పైగా గ్రాఫ్టింగ్ విధానంపై ప్రయోగాత్మకంగా వారు గ్రాఫ్టింగ్ చేసి విధానంపై అవగాహన, అనంతరం తదుపరి శాంతిపురం మండలం కోనేరు కుప్పం గ్రామంకు చెందిన విశ్వనాథ రెడ్డి చెందిన పంట పొలంలో అంట కట్టిన వంగ మొక్కల సాగు తోటను పరిశీలించినారు. గంగవరం మండలం గుండ్రాజు పల్లి గ్రామానికి చెందిన గ్రీన్ ఆర్గానిక్ ఫార్మ్స్ కు సంబంధించి శ్రీనివాసులు చెందిన నేల రహిత సాగుకు చెందిన వాటిని పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమము లో ఇండో ఇజ్రాయిల్ ఎంబస్సి న్యూ ఢిల్లీ,అగ్రికల్చర్ అటాచీ (ప్రతినిధి) ఉరీ రూబిన్ స్టీన్,ప్రాజెక్ట్ ఆఫీసర్ బ్రహ్మదేవ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి జిల్లా ఏపీఎంఐపి అధికారి బాలసుబ్రమణ్యం, హార్టికల్చర్ ఏడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నాదెండ్లను కలిసిన జనసేన పార్టీ ఇన్చార్జి కోటా వినుత



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని విజయవాడలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వం గెలుపు కొరకు కృషి చేసిన జనసేన పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని చర్చించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజకీయ గురించి చర్చించినట్లు తెలిపారు.

# లక్ష్మీపురంలో పర్యటించిన బొజ్జల బృందమ్మ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలో చిట్టతూరు పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం కార్యకర్త ఆరూరు దామోదరం కుట్టి కుమార్తె కావ్య వివాహం సందర్భంగా బుధవారం నలుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పాల్గొని వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు. చిత్తుతూరు పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# షికారి పాలెంలో చేతబడులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని షికారి పాల్యం గ్రామంలో చేతబడులు చేస్తున్నారని గ్రామస్తులు బుధవారం ఆరోపించారు. వారుమాట్లాడుతూగ్రామంలో నివాసాల మధ్యన ఎవరో చేతబడి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఒక వ్యక్తి ఇంటి వద్ద భూమి లోపలకనిపించిన పూజా సామాగ్రి ఇతర బొమ్మలు వస్తువులు గమనించామని ,గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొందరు అపరిచిత వ్యక్తులు తిరుగాడుతున్నారనివారి వల్ల పలు రకాలైన సమస్యలు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. రాత్రి వేలల్లో భయంతో ప్రజలు నిద్రపోవడం లేదని దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కృష్ణాపురం జలాశయం జలకల



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం తుఫాన్ కారణంగా కృష్ణాపురం జలాశయం పూర్తి స్థాయి నుండి జలకలుగా ఉంది. ఈ డ్యాం ద్వారా 16 చెరువులకు నీరు పంపడం జరిగింది. ఈ డ్యాం సందర్శించడం తమిళనాడు నుంచి ఆంధ్ర నుండి అధిక సంఖ్యల్లో జలాశయాన్ని సందర్శిస్తున్నారు.

# ఎమ్మెల్యే బొజ్జలపై తప్పుడు కథనం ప్రసారం చేసిన ఛానల్‌పై టీడీపీ పోలీసులకు ఫిర్యాదు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన ఉద్దేశంగా పనిచేస్తున్న శ్రీకాళహస్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. సుబ్బయ్య హెచ్చరించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజాసేవే పరమార్థంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఐదేళ్లలో భ్రష్టుపట్టిన వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూనే నిరంతరం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని చెప్పారు. అయితే ఓ ఛానల్ నిర్వాహకులు ఎమ్మెల్యేపై తప్పుడు కథనం ప్రసారం చేయడంతోపాటు ఆ కథనంలో కనికట్టు ప్రదర్శించడం చూస్తుంటే వారి నిజాయితీకి అర్థం పడుతోందని ఆరోపించారు. ఆ మేరకు ఆ ఛానల్ పై శ్రీకాళహస్తి పట్టణ ఒకటవ పోలీసు స్టేషన్‌లో బుధవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజీవ్ నగర్ లో ఆక్రమణలను తొలగిస్తే పేదల ఇళ్లను బలవంతంగా కూలదోసినట్లు, దళారులకు అడ్డుకట్టవేస్తూ ఆలయ ప్రక్షాళనకు శ్రీకారం చుడితే పారదర్శకత లేనట్లుగా ప్రచారం చేయడం చూస్తుంటే ఆ స్క్రిప్ట్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పకనే తెలుస్తోందన్నారు. ఈ ఛానల్‌కు గత ఐదేళ్లపాటు సాగిన అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు, భూములు, ఇంటి స్థలాల ఆక్రమణల పర్వం కనిపించినట్లు లేదన్నారు. కనిపించినా సర్దుకున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తొలి విడతగా ప్రధానమైన ఓటేరు కాలువలో పూడికతీత, మరమ్మతులకు రూ.50లక్షల నిధులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. తర్వాత దశలవారీగా అభివృద్ధికి ఇప్పటి వరకు వంద కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన ఘనత ఒక్క సుధీర్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. అంతేకాదు ఆలయాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అనుబంధమైన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పునఃప్రారంభించడానికి చర్యలు ప్రారంభించి జేఎన్టీయూలో విలీనానికి అనుమతులు తీసుకొచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రకటించి రాష్ట్రంలోని 175 మంది శాసనసభ్యులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. పత్రికలన్నా, వార్తా ఛానళ్లు అన్నా తమకు ఎంతో అభిమానం, గౌరవమని అన్నారు. కానీ ఇటువంటి కనికట్టు ప్రదర్శనలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బయ్య, గోపినాథ్, ముని రాజ యాదవ్, జయప్రకాష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కుట్రతోని ప్రొఫెసర్ చెంగయ్యపై దాడి.. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉన్నత హోదాలో వ్యవహరిస్తున్నాడని, పక్క ప్రణాళికతో కుట్ర పన్ని దళిత ప్రొఫెసర్ చెంగయ్యపై మత ప్రచారం చేశాడని అభియోగాన్ని మోపి అగ్రవర్ణాల వ్యక్తులు ప్రోత్సాలంతో బజరంగ్ దళ్ దాడికి పాల్పడ్డారని దళిత క్రిస్టియన్ మైనారిటీ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ చెంగయ్యపై దాడిని ఖండిస్తూ బుధవారం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ అరుల్ అరసు, విశ్రాంత న్యాయమూర్తి గుర్రప్ప మాట్లాడారు. ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలో మతసామరస్యాలకు ప్రతీకగా ఉండే మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే దాడి జరిగిందన్నారు.



రాజ్యాంగబద్ధంగా ప్రొఫెసర్ చెంగయ్య తప్పు చేసి ఉంటే ఆధారాలతో వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలి, కానీ దానికి విరుద్ధంగా ఆయన వ్యక్తిగత చాంబర్ లోకి వెళ్లి బలవంతంగా ఈడ్చుకుంటూ, బూతులు తిడుతూ బయటికి లాక్కొచ్చారన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం దాడికి పాల్పడిన వారిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ చెంగయ్యపై జరిగిన దాడి పరిశీలిస్తే ఉద్దేశపూర్వకంగానే దాడి చేసినట్లుగా అర్థమవుతుందన్నారు. ఉన్నత విద్యావంతుడుగా దళిత సామాజిక వర్గానికి చెందిన చెంగయ్యను దెబ్బతీయడానికి అక్కడి అగ్రవర్ణ సమూహం కుట్ర పన్నిందని ఆగ్రహించారు. ఎక్కడో ఉత్తరాదిలో జరిగినట్లుగా తిరుపతిలో ఇలాంటి మతపరమైన దాడులు ఎవ్వరికి మంచిది కాదన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోకపోతే కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత సాహిత్య అకాడమీ నాయకులు ధనశేఖర్, బీఎస్పీ నాయకులు వెంకటేష్, పాల్ రాజ్, ప్రభాకర్, రమేష్, వెంకట్, మార్టిన్ పాల్గొన్నారు.

# 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

**తడ మేజర్‌న్యూస్:** మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి ఈనెల డిసెంబర్ 6 తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శరత్ బాబు రైతులకు పిలుపు ఇచ్చారు. 6వ తేదీన అక్కంపేట, 7 వ తేదీన మాంబట్టు, 10న గ్రద్ద గుంట, 11న ఆరూరు,12వ తేదిన వెండ్లూరుపాడు, 13న తడ కండ్రిగ, 17 న పల్లిపాలెం, వెలగల వాగు, 18న గొల్లల ములువు, 19 తేదీన కారిజాత, 20 వ తేదీన వాటం బేడు, 21 న కాదలూరు, 24న వేనాడు, 26 న పులివెంద్ర, 27 తోపు కండ్రిగ, దేవుని కండ్రిగ, 28న కొండూరు, 31న తడ, 02వ తేదీ జనవరి 2025 న అండకుండల, 03వ తేదీ పూడి, 04వ తేది బీవీ పాలెం , పెరియవట్టు,07న రామాపురం, పన్నం గాడు,08న ఇరకం ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో రెవెన్యూ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి ఈ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని వారి సమస్యలను పరిష్కరించుకోవాల్సినదిగా తహసిల్దార్ శరత్ బాబు కోరారు.

# రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలోని బండకిందపల్లి,పెద్దగొట్టిగల్లు గ్రామపంచాయతీలో పరిధిలో గల బడబల్లవంక ప్రాజెక్టు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో తహసీల్దార్ రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పెద్దగొట్టిగల్లు- రెడ్డివారిపల్లి దారిలో రోడ్డుపై నీరు పూర్తిస్థాయిలో నిలిచిపోయింది. ప్రజలు నడవడానికి, వాహనాల తిరగడానికి ఇబ్బంది కలిగింది. జేసీబీ సహాయంతో నీటిని వంకకు మళ్లించారు. రోడ్డుపై ఎక్కువగా నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వెంటనే తహసీల్దార్ చర్యలు తీసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ సురేంద్ర, వీఆర్ఏ లు ఇర్ఫాన్ అలీ, లక్ష్మణ, దాము తదితరులు పాల్గొన్నారు.

# 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల్లో తెలియజేయాలని కోరారు. ఈనెల 6న బంద కింద పల్లి, 10న పెద్దగొట్టిగల్లు, 16న బొమ్మయ్యగారి పల్లి, 19న చిచ్చిలివారి పల్లి, 20న పెద్దమల్లెల, 24న మోటు మల్లెల, 26న గానుగచింత, 28న రొంపిచెర్ల -1, 30న రొంపిచెర్ల-2 గ్రామ పంచాయతీలలో ఈ రెవెన్యూ గ్రామ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు భూ రికార్డుల సమస్యలు, ఆన్లైన్ సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఒకరు అరెస్ట్.. అక్రమంగా మద్యం స్వాధీనం



**వాకాడు మేజర్ న్యూస్ :** వాకాడు ఎక్సైజ్ పరిధిలోని కోట వాకాడు చిట్టమూరు మండలాల్లో అక్రమంగా మద్యం బెల్టు షాపుల్లో విక్రయాల దాడుల్లో భాగంగాకోట మండలం గూడలి గ్రామంలోని సునీత అనే మహిళ ఇంటి వద్ద తొమ్మిది మద్యం బాటిల్లను పట్టుకొని ఆమెను అరెస్ట్ చేశారు. వాకాడు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ వివరాల మేరకు దాడుల్లో భాగంగా బుధవారం పక్కా సమాచారంతో కోట మండలం గూడలి గ్రామంలోని సునీత అనే మహిళ నిబంధనలు విరుద్ధంగా బుల్ షాప్ నిర్వహిస్తున్నారని సమాచారంతో వెళ్లి ఆమె ఇంటిలో తొమ్మిది మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సిఐ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ రాధాకృష్ణ రాజయ్య, సిబ్బంది వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య , తదితరులు ఉన్నారు.

# సూర్యప్రభ వాహనంపై గోవర్ధన గిరిధారి రూపంలో పద్మావతి

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన బుధవారం ఉదయం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీకృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహన సేవ సాగింది. భక్తులు అడుగడుగునా నారికేళం, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. సూర్యభగవానుడు ప్రత్యక్ష నారాయణుడు. లక్ష్మీ సమేతుడైన శ్రీమన్నారాయణుడు సూర్యమండలాంతర్గతుడై వెలుగొందుతున్నాడని ఉపనిషత్తులు పేర్కొంటున్నాయి. సూర్యభగవానుని కిరణస్పర్శతో పద్మాలు వికసిస్తాయి. అలాంటి పద్మాలే లక్ష్మికి నివాసస్థానాలు. సూర్యనారాయణుని సాక్షిగా తిరుచానూరులో శ్రీవారు తపమాచరించి కృతార్థులయ్యారు. సూర్యప్రభ వాహనంలో అమ్మవారి దర్శనం ఆరోగ్యం, ఐశ్వర్యం, సత్సంతానం, సుజ్ఞానం మొదలైన ఫలాలను పరిపూర్ణంగా ప్రసాదిస్తుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చంద్రప్రభ వాహనంపై ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం ఉదయం 8 గంటలకు అమ్మవారి రథోత్సవం వైభవంగా జరుగనుంది. సర్వాలంకార సంశోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల మనోరథాలన్నీ సిద్ధిస్తాయి. అలాగే రాత్రి అశ్వవాహనంపై అమ్మవారు విహరించనున్నారు. వాహనసేవల్లో తిరుమల పెద్ద జీయ్యంగార్, చిన్న జీయ్యంగార్, ఈవో జె.శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర ఉన్నతాధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సూర్యప్రభ వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా ద్వాదశ సూర్యదేవ గణాలు

**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం సూర్యప్రభ వాహన సేవలో వివిధరాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 12 కళాబృందాలు 257 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ద్వాదశ సూర్యదేవ గణాల ప్రదర్శనలో ఒక్కో విద్యార్థి ధాత, ఆర్యమ, మిత్ర, వరుణ, ఇంద్ర, వివస్వంత, అంశుమంత, త్వస్త, విష్ణువు, భగ, పూష, క్రతువులతో సహా ఒక్కో సూర్యదేవ గణాన్ని ప్రదర్శించి భక్తులను ఆహ్లాదపరిచారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన 15 మంది కళాకారులు యక్షగానం, 25 మంది యువతులు 'మహాలక్ష్మి స్తుతి', భరతనాట్యం నేత్రపర్వంగా సాగింది. దప్పుతోపాటు కోలాటం, కడప డ్రమ్స్ భక్తులలో మరింత భక్తి భావాన్ని పెంపొందించింది.







# బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జ్‌గా షణ్ముగం

**దక్షిణాది రాష్ట్రాల్లో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తా :షణ్ముగం**

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగంను నియమిస్తూ ఆ సంఘ జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. షణ్ముగం ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల కులాల అభ్యున్నతికి చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకొని ఆయనకు దక్షిణాది రాష్ట్రాలు అయినా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాలకు కూడా ఇన్చార్జిగా ఎంపిక చేయడం జరిగింది. దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జిగా నియమితులైన షణ్ముగం మాట్లాడు తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జిగా నియమించడం జరిగిందని ఆ మేరకు ఆరు కృష్ణయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘా బలోపేతానికి రాష్ట్రంలో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో కూడా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తనకు అప్పగించిన బాధ్యతలను తూచా పాటించి జాతీయస్థాయిలో బీసీల సేవలో నిమగ్నమతామన్నారు. రాజ్యాంగపరంగా బీసీలకు దక్కవలసిన హక్కులను సాధించేందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య నేతృత్వంలో పాటు పడతానని అన్నారు. ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇదివరలో బీసీల పక్షాన నిలబడి బీసీల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలను చేపట్టడం జరిగిందని అదే స్థాయిలో ప్రస్తుతం తనకు కేటాయించిన పదవి ద్వారా మరింత ఉత్సాహంతో బీసీల పక్షాన నిలబడి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏ బీసీకి అన్యాయం జరగకుండా వారి సమస్యలపై నిరంతరం పోరాడు తానని రాజకీయ లకు అతీతంగా బీసీల హక్కులను కాపాడుతానని అన్నారు. రాజకీయంగా, కులవృత్తులపరంగా బీసీలకు అందవలసిన అన్ని సంక్షేమాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి బీసీలను ఆర్థికంగా ఎదిగేందుకు ఉద్యమిస్తానని తెలిపారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లు బీసీల పక్షపాతిగా పేరు ప్రఖ్యాతులు పొందారు అని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీసీ వర్గాలకు చెందిన అన్ని జాతుల వారి సమస్యల పరిష్కారంలో ఎలాంటి తారతమ్యాలు చూడకుండా కులాల అభివృద్ధికి సంఘటితంగా పోరాటం చేస్తానన్నారు.



# అమ్మవారి పంచమి తీర్థానికి ఏర్పాట్లు పూర్తి

**శ్రీవారి సారే ఊరేగింపు మార్గం పరిశీలన**
**భక్తులు సేద తీరేలా విశ్రాంతి కేంద్రాలు**
**భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, ఏర్పాటు**
**ప్రత్యేక క్యూలైన్ల ద్వారా పుష్కరిణిలోకి భక్తులను పంపేలా ఏర్పాట్లు**
**టిటిడి ఈవో జె.శ్యామలరావు**



**తిరుచానూరు, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన డిసెంబరు 6వ తేదీన జరుగనున్న పంచమి తీర్థానికి అన్నిఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. అలిపిరి నుండి శ్రీవారి సారే ఊరేగింపు మార్గాన్ని ఈవో టిటిడి జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు తదితర ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఈవో మాట్లాడుతూ పంచమి తీర్థం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి సారే ఊరేగింపుగా అలిపిరి చేరుకుంటుందన్నారు. అలిపిరి నుండి కోమలమ్మ సత్రం, శ్రీ కోదండరామ స్వామి ఆలయం, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరులోని పసుపు మండపం, అమ్మవారి ఆలయాన్ని తీసుకుని వచ్చి పూజలు నిర్వహిస్తామన్నారు. తరువాత పంచమి తీర్థ మండపనికి వేంచేసి అమ్మవారికి అభిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. పంచమి తీర్థం నిర్వహణకు అవసరమైన ఇంజినీరింగ్‌పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు వేచి ఉండేందుకు నాలుగు ప్రాంతాలలో షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి నుండి తిరుచానూరుకు వచ్చే మార్గంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూలు, పూడి రోడ్డులో, తిరుచానూరు రోడ్లలో ఏర్పాటుచేసిన క్యూలైన్లలో భక్తులు వేచి ఉండేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. భక్తులు వేచి ఉండటానికి ఏర్పాటు చేసిన షెడ్లలో అన్నప్రసాదం, అల్పాహారం, బాదం పాలు, తాగునీరు అందిస్తామన్నారు. మహిళలకు పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు, తిరిగి వెళ్లేందుకు గేట్లు, బారీకేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి ఏడాది పంచమి తీర్థంకు విచ్చేసే భక్తుల సంఖ్య పెరుగుతూ ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. పద్మపుష్కరిణిలో ఉదయం 12 గంటలకు చక్ర స్నానం కార్యక్రమాన్ని శాస్రోక్తంగా నిర్వహించనున్నట్టు ఈఓ తెలిపారు. పంచమి తీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడు తూ ప్రతి భక్తుడికి ఎలాంటి అసౌకర్యం కులగ కుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అలిపిరి నుండి తిరుచా నూరులోని పసుపు మండపం వరకు శ్రీవారి సారే ఊరేగింపుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులవాహనాల పార్కింగ్, హోల్డింగ్ పాయింట్లు ఉపయోగించుకొని పుష్కరిణిలో పవిత్ర స్నానంచేసుకుని అమ్మవారి దర్శనం చేసుకోవాలన్నారు. అంతకుముందు ఈఓ, ఎస్పీ, టిటిడి ఉన్నతాధికారులతో కలిసి అలిపిరి, కోమలమ్మ సత్రం, కోదండరామ స్వామి వారి ఆలయం, గోవిందరాజ స్వామి వారి ఆలయం, ఆర్టీసీ బస్టాండ్, తిరుచానూరులోని పసుపు మండ పం, నవజీవన్ కంటి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్, జడ్పీ హైస్కూల్, పూడి రోడ్డుల వద్ద ఏర్పాటు చేసిన జర్మన్ షెడ్లు, క్యూ లైన్లు, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, టిటిడి ఉన్నతాధికారులు, పోలీస్, పంచాయతీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వర్షాధార పంటల కన్నా ఆరుతడి పంటలపై మొగ్గుచూపండి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రైతులు వర్షాధార పంట కన్నా ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత అన్నారు. కార్వేటి నగరం మండలం డిఎం పురం, కే ఎం పురం, పంచాయతీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువుల కన్నా, సేంద్రియ ఎరువుల వాడటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ప్రతి రైతు పంటలు మార్పిడి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పడుతున్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యత




**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్. కే. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ ఎన్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయంతో విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మనము ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రక్తం అవసరమైన వారికి సంజీవని లాంటిదని రక్తదానం చేసిన విద్యార్థులను వారితో పాటు రక్తదానం చేసిన అధ్యాపకులు కోటేశ్వరరావు, విజయ మహేష్, వీర కుమార్ లను అభినందించారు. సుమారు 15 యూనిట్లు రక్తాన్ని విద్యార్థులు డొనేట్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ బ్లడ్ బ్యాంకు ప్రాంతీయ వైద్యశాల గూడూరు వారు ఎన్.ఎస్.ఎస్ అండ్ రెడ్ రిబ్బన్ క్లబ్ ప్రతినిధులను అభినందిస్తూ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పీర కుమార్, అధ్యాపకులు కిరణమై డాక్టర్ ఝాన్సీ, వాణి, లక్ష్మీ హిమబిందు, రవిరాజు, . వెంకటేశ్వర్లు, .రమేష్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులనువేగవంతం చేయాలి




**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సిబ్బందితో తిరుపతి జిల్లా %ణబౌహీూ% పిడి శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు పంచాయతీల వారీగా జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు పిడి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద చిన్న చిన్న పనులు కూడా నెలలు తరబడి జరుగుతున్నాయని వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు కొన్ని ప్రాంతాల్లో ఫీల్డ్ సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదని వారిపై చర్యలు తప్పవని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెంగయ్యపై భౌతికి దాడి హేయమైన చర్య



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో అన్యమత ప్రచారం చేస్తున్నారని వచ్చిన ఆరోపణపై ఆచార్య సిహెచ్ చెంగయ్యపై కొందరు బయట వ్యక్తులు దాడి చేయడం హేయమైన చర్యఅని ఏపీ దళిత కాపు బీసీ సంఘం అధ్యక్షులు సుంగలూరి శివకాపు అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడుకి బుధవారం వినతి ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆచార్య సిహెచ్ చెంగయ్యపై విశ్వవిద్యాలయంలో అన్యం మాత ప్రచారం చేసి ఉంటే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆయనపై బయట వ్యక్తులు యూనివర్సిటీలో ప్రవేశించి దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన బయట వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ బయట వ్యక్తులు ఆరోపించినట్టు చెంగయ్య బలవంత మతమార్పిడులు చేసి ఉన్నట్లయితే ఆయనపై రిజిస్ట్రార్, ఉపకులపతికి పోలీసులకు ఫిర్యాదు చేసి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆచార్యునిపై భౌతిక దాడి చేయటం చట్టరీత్యా నేరం, హిందువులందరూ అన్ని మతాలను గౌరవించాలని, వర్సిటీలో హిందూ ధర్మాన్ని కాపాడాలని రిజిస్టార్, విసికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జయరామయ్య, సెక్రటరీ ముని, నరేంద్ర యాదవ్, ట్రెజరర్ ఆనంద్ లు పాల్గొన్నారు.

## పిచ్చాటూరు రోడ్డు గుంతలో పూడ్చివేత

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పిచ్చాటూరు మార్గంలో ఆర్సిపి స్కూల్ వద్ద రోడ్డు గుంతలుపడి వర్షపు నీరు చేరడంతో ప్రయాణికులు అవస్థలు పడుతూ ప్రమాదం జరిగే విధంగా ఉండడంతో స్థానికులు సమస్యను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే ఆర్అండ్ బి అధికారులను పంపి సమస్యను పరిష్కరించారు. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), పిఈఎస్ వైద్య కళాశాల సంయుక్తంగా ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో బుధవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి పి.ఇ.ఎస్ వైద్య కళాశాల,కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా,,చిత్ర నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎయిడ్స్ పై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహనా కల్పించారు.ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీ లేదా ఎయిడ్స్ సోకడానికి ప్రధాన కారణం అసురక్షితమైన సెక్స్. కండోమ్లు వినియోగించకుండా.. లైంగిక సంపర్కంలో పాల్గొనడం వల్ల ప్రధానంగా ఈ వ్యాధి సోకుతుందని ఈ వైరస్ వీర్యంలో, యోని ద్రవాల్లో, రక్తంలో ఉంటుందిని శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి జరుగుతుందిని, రక్తమార్పిడి,అవయవ మార్పిడి, అసురక్షితమైన వైద్య విధానాల వల్ల హెచ్ఐవీ ప్రసారమవుతుందిని, వైరస్ ఉన్న వ్యక్తికి వినియోగించిన ఇంజెక్షన్లు మరొకరికి ఉపయోగించడం వల్ల కూడా వైరస్ వ్యాప్తి జరుగుతుందిని, తల్లి నుంచి బిడ్డకు కూడా ఈ వైరస్ సంక్రమిస్తుందిని, తల్లికి ఎయిడ్స్ ఉన్నట్లయితే.. ప్రసవ సమయంలో లేదా తల్లి పాలివ్వడంతో ఈ వ్యాధి సంక్రమిస్తుందిని, వ్యాధి నిర్ధారణకు హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్ధారణకు కొన్ని నిర్దిష్ట పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు హెచ్ఐవీ, ఎయిడ్స్ నయం కానీ ఓ దీర్ఘకాలిక వ్యాధి అని, కానీ జీవనశైలిలో మార్పులు.. మెడిసన్ తో దీనిని కంట్రోల్ చేయవచ్చు నని తెలిపారు. పీఈఎస్..వైద్య కళాశాలకు చెందిన వైద్య బృందం డా . దినేష్, డా. అనిల్,డా మెల్విస్ డేవిడ్ లు వివిధ హెచ్ఐవీ ఎయిడ్స్ టెస్ట్ లు హెచ్ఐవీ యాంటీ బాడీ టెస్ట్, యాంటిజెన్ టెస్ట్, న్యూక్లియిక్ యాసిడ్ టెస్ట్ సీడీ కౌంట్, వైరల్ లోడ్ టెస్ట్ గురించి విద్యార్థులకు అవగాహనా కల్పించారు.హెచ్ఐవీ ఎయిడ్స్ సోకినా వారు డాక్టర్లు సూచించిన మందులను జీవితాంతం వాడుతూనే ఉండాలని, ఇది వారు ఆరోగ్యంగా ఉండేందుకు సహాయం చేస్తుందని, త్వరగా తగ్గిపోవాలని మోతాదుకు మించి తీసుకోకూడదని, అలాగే చికిత్స ప్రభావం ఎలా ఉందో తెలుసుకోవడానికి సీడీ4 సెల్ కౌంట్ చేయించుకోవాలి సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవీ ఎయిడ్స్ పై హెల్త్ టాక్, అవేర్నెస్ స్కిట్, అవేర్నెస్ డాన్స్, పోస్టర్ కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ సుధాకరబాబు, వైస్ -ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్%డ%డీ డైరెక్టర్ కోదండరామయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జే. మాధవన్, కోఆర్డినేటర్ గంగాధరన్, పిఆర్ ఓ ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పై దాడి హేయమైన చర్య

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎస్వీయూనివర్శిటీలో ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ సీహెచ్.చెంగయ్యపై దాడి హేయమైన చర్యగా శ్రీకాళహస్తి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. దాడికి పాల్పడి రెండు రోజులు గడుస్తున్నా ఇంత వరకు ప్రభుత్వం కానీ. అధికార యంత్రాంగం కానీ స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ సంఘటనపై చర్యలు తీసుకోకుంటే తిరుపతి ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎవరి మతం వారికి గొప్పదన్నారు. దళితుడైన ప్రొఫెసర్ తన ఇష్టప్రకారం మరో మతంలోకి ప్రవేశించడం తప్పుగా పరిగణించడం తగదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయనపై ఆకారణంగా దాడి చేసి కారు అద్దాలు పగులగొట్టి భీభత్సం సృష్టించారని తెలిపారు. ఒక రకంగా చెప్పలంటే ప్రొఫెసర్ చెంగయ్యపై హత్యాయత్నమే జరిగిందని ఆరోపించారు. అయినా రక్షణ కల్పించాల్సిన పోలీసులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనికితోడు ప్రభుత్వం నుంచి కూడా ఈ సంఘటనపై ఎటువంటి ప్రకటన రాకపోవడం వెనుక అంతర్యమేమిటో అంతుచిక్కడం లేదన్నారు. ఈ సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. వెంటనే దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తిరుపతి ఎస్పీ కార్యాలయాన్ని ముట్డిడించడంతోపాటు ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయానికి చేరుకుని తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జీవమణి, అధ్యక్షుడు అంబ్రోస్, రవిశ్యాని, భాస్కర్, మిర్జా సాహెబ్, లాలు, ఇస్మాయిల్, రషీద్ బాయ్, మస్తాన్, జోసఫ్, దేవనేసన్, విజయ్ కుమార్, మణిబాబు, రమేష్, కొండయ్య, శ్యామ్ పాల్ తదితరుల పాల్గొన్నారు.




## ప్రశాంతంగా జరిగిన గుర్తింపు ఎన్నికలు

5

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్లో రైల్వే కార్మికుల యూనియన్ గుర్తింపు ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి ప్రధానంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సవాంగ్,సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మధ్య పోటీజరిగింది. రైల్వే కార్మికుల యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో భాగంగా గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఎన్నికలు ప్రశాంతంగా సాగుతున్నాయి సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సవాంగ్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మధ్య పోటీ జరుగుతుంది 4, 5 తేదీల్లో ఎన్నికలు కొనసాగనున్నాయి 360 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు రెండు యూనియన్ నాయకులు విజయం తమదేనని దిమా వ్యక్తం చేస్తున్నారు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.





## అక్రమ మైనింగ్ కు కూటమి ప్రభుత్వ దారులు

**గూడూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభు త్వంలో అక్రమ మైనింగ్ ద్వారా వేల కోట్ల రూపాయల దోచుకున్న వారికే టిడిపి ప్రభుత్వం మైనింగ్ అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంట శ్రీనివాసులు రెడ్డి ఆరోపించారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పంట మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మైనింగ్ ద్వారా వేల కోట్ల రూపాయలు అవకతవకలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. పాదయాత్రలో లోకేష్ పర్యటిస్తూ మైనింగ్ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. అక్రమార్కులకు మైనింగ్ అనుమతులు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అక్రమ మైనింగ్ కార్యకలాపాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి ఇంచార్జ్ పూల చంద్రశేఖర్ ,రావూరి బ్రహ్మయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీలో ఆర్థిక అక్రమాలు, కుంభకోణాలపై గర్జించిన కాంగ్రెస్




**- టీటీడీ పరిపాలన భవనం ఎదుట ధర్నా**
**- దేవుడు సొమ్ము కాజేసిన అవినీతిపరులతో కూటమినేతలు కుమ్మక్కయ్యారా?**
**- అక్రమ హాకర్ లైసెన్సు, కాంట్రాక్టర్ల అక్రమాలపై, వాటర్ బాటిళ్ల కుంభకోణంపై శ్వేత పత్రం విడుదల చేయాలి**
**- కాంగ్రెస్ పార్టీ తిరుపతి అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసునికి భక్తులు సమర్పించిన కానుకలను తమ ఇష్టారాజ్యంగా ఖర్చు చేసి, తమ రాజకీయ ప్రాబల్యం పెంచుకోవడానికి, 2024 ఎన్నికల్లో విజయం సాధించడానికి టీటీడీ నిధులను దుర్వినియోగం చేసిన వారందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ టీటీడీ పరిపాలన భవనం ఎదుట కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో బుధవారం భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. పార్టీ జెండాలు చేత పట్టుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టీటీడీలో ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డవారని కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ టిటిడిని తమ సొంత జాగీర్ గా భావించి గత ప్రభుత్వ పాలకులు, మాజీ చైర్మన్లు, పాలకమండలి సభ్యులు, వైసిపి నాయకులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనపై శ్రీవారి భక్తులు, తిరుపతి ప్రజలు, టిటిడి ఉద్యోగులు సైతం విసిగిపోయారని తెలిపారు. ప్రధానంగా తిరుమలలో 2019 కి ముందు ఉన్న హాకర లైసెన్సుల కన్నా వందల సంఖ్యలో అక్రమంగా తమ అనుచరులకు హాకరు లైసెన్సులు కేటాయించి ఉపాది కల్పించారని ఆరోపించారు. ఒక హెూకర్ లైసెన్స్ తో నాలుగైదు చోట్ల వ్యాపారాలు చేస్తూ టీటీడీని దగా చేశారని ఆయన మండిపడ్డారు. హాకర్ లైసెన్సులను లక్షల రూపాయలకు అమ్ముకున్నారని కొన్నిచోట్ల ఫుడ్ లైసెన్సులుగా మార్చుకునేందుకు కోట్ల రూపాయలు వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని తెలుస్తోందన్నారు. దీనిపై టిటిడి విజిలెన్స్ విచారణ చేపట్టాలన్నారు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిలు భక్తులకు, పర్యావరణానికి ముప్పు పేరుతో ప్లాస్టిక్ బాటిల్స్ కు బదులుగా గ్లాసు బాటిళ్ళను తిరుమలకు తెప్పిస్తామని శ్రీవారి భక్తులను నమ్మించారన్నారు. తిరుచానూరుకి మూడు కిలోమీటర్ల దూరంలో తన బంధువుల చేత బాటిల్ తయారీ పరిశ్రమను పెట్టించిన భూమన కరుణాకర్ రెడ్డి వాటిలో శుద్ధి చేసిన నీరు నింపి 20 రూపాయలకు విక్రయించడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ బాటిల్ తయారీ పరిశ్రమకు అప్పటి టీటీడీ అధికారులు నిధులు సమకూర్చారని వస్తున్న ఆరోపణలపై ఈవో సమాధానం చెప్పాలని, వాస్తవాలను భక్తులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత పాలకమండలి చైర్మన్ ల సహకారం, వైసీపీ నేతల అండదండలతో కాంట్రాక్టర్లు దొంగ గ్యారంటీ ఇచ్చి తమ అర్హతకు సంబంధించి దొంగ సర్టిఫికెట్లు పెట్టి టీటీడీలో కోట్ల రూపాయల పనులు చేశారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. తక్షణం టిటిడి ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు సమర్పించిన బ్యాంకు గ్యారంటీలు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లపై విజిలెన్స్ విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చి టీటీడీని మోసం చేసిన వారిపై అలాగే వారిని ప్రోత్సహించిన వారిపై, సంబంధిత అధికారుల పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలల పైనే అవుతున్నా ఇప్పటివరకు టీటీడీలో జరిగిన అక్రమాలకు కారకులైన వారిని గుర్తించకపోవడం దారుణం అన్నారు. కూటమినేతల అలసత్వం, తీరు చూస్తే గత ప్రభుత్వ పాలకులతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. దీనిపై టిటిడి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకొని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 2019 నుంచి వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో భారీ అవినీతి, అక్రమాలు, ఆశ్రిత పక్షపాతం తో అనేక పనులు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఆనాడు ఆందోళనలు చేసిన టిడిపి, జనసేన బిజెపి నాయకులు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. తాము అధికారంలో కి వచ్చేసాం కాబట్టి ఇక ప్రశ్నించాల్సిన అవసరం లేదని అనుకుంటున్నారా లేకుంటే తమ వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. శ్రీవారి నిధులను పక్కదో పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం కూటమినేతలకు ఉందా లేదా అని ఆయన ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారికి సమర్పించే ప్రసాదాలలో కల్తీ నెయ్యి వాడారని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించినా ఇంతవరకు దోషులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని, కారకులు ఎవరో బయట పెట్టలేదని ప్రశ్నించారు. సిట్ దర్యాప్తు పేరుతో జరుగుతున్న విచారణ మరో నాలుగు గేండ్లు కొనసాగిస్తారా అని ప్రశ్నించారు. తిరుమలలో భక్తుల సమర్పించిన తలనీలాలు ఆన్లైన్ టెండర్లలో సైతం అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయన్నారు. తిరుమలలో శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను, వసతి గదులను సైతం అమ్ముకున్న గత వైసిపి ప్రతినిధుల బండారం బయటపెట్టినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని కూటమినేతలు సమర్థిస్తున్నారా లేక ఏమి జరగకపోయినా జరిగిందని అసత్య ప్రచారాలు చేశారా అని ఆయన నిలదీశారు. తప్పు చేసిన వారు తప్పించుకునే అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల నిర్మాణం పేరుతో శ్రీవాణి పథకం పేరుతో కోట్ల రూపాయలు వసూలు చేశారని ఇందులో భారీగా అక్రమాలు జరిగాయని కూటమినేతలే ప్రకటించారన్నారు. ప్రస్తుత పాలకమండలి చైర్మన్ సైతం శ్రీవాణి నిధులు ఇకపై ఒకే అకౌంట్లో వేస్తామని చెప్పారన్నారు. అయితే గతంలో కార్పస్ ఫండ్ కింద కేటాయించిన నిధులు ఎంత ఖర్చు చేశారు, ఎన్ని దేవాలయాలు కట్టారు అనే అంశంపై టిటిడి శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మించిన దేవాలయాలలో నాణ్యత లోపాలు ఉన్నాయని, భారీగా నిధులు దుర్వినియోగం అయినట్లు వస్తున్న ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ టిటిడిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ లకు వారి సీనియార్టీ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పొరుగు సేవల నుంచి తీసుకువచ్చి టిటిడిలో పెట్టడం వల్ల రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కావడం లేదని పదోన్నతులు లేకుండానే ఎస్సీ ఎస్టీలు పదవీ విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే టిటిడిలో తక్షణం ఖాళీ పోస్టుల భర్తీకి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, నూతన పాలకమండలి చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం టిటిడిఈఓ శ్యామల రావు ని కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, పిసిసి ఎస్సి విభాగం కోఆర్డినేటర్ భోయన నరేంద్రబాబు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తలారి గోపి, ఉపాధ్యక్షుడు మోహన్, నాయకులు వై.సుబ్రహ్మణ్యం, వెంకట్రామయ్య, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో భారీ వర్షం

**- లోతట్టు ప్రాంతాలు జలమయం - నదులను తలపించిన వీధులు**



**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** ఫెంగల్ తుఫాను ప్రభావంతో నాయుడుపేట పట్టణంలోమ వాన దంచికొట్టింది. భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షపాతం నమోదవడంతో వీధిలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరుచేరింది. భారీ వర్షం కారణంగా వ్యాపారులు, ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడ్డారు. నాయుడుపేట పట్టణం వ్యాప్తంగా బుధవారం ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.వాగులు , వంకలు వీధులు,ఉధృతంగా ప్రవహించాయి.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వరి పొలాలు నీట మునిగాయి.

## డిగ్రీ పరీక్షా కేంద్రాలను విసి తనిఖీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్ మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల నిర్వహణను ఉపకులపతి ఆచార్య అప్పారావు గాయత్రి, ఆర్ సి రెడ్డి కళాశాలను పరీక్షల డీన్ ఆచార్య కిషోర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ధామ్ల నాయక్ తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 62 పరీక్ష కేంద్రాలలో 12 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 వేల మంది విద్యార్థులు రాసే ఈ పరీక్షలు గత కొంతకాలంగా క్రమంగా తగ్గుతూ 12 వేలకు చేరుకుందని తెలిపారు. తద్వారా అనేక సెంటర్లలో నిర్వహించాల్సిన పరీక్షను సంఖ్యాబలం తగ్గడంతో 62 సెంటర్లకు పరిమితమైందన్నారు.



## పెళ్ళికానుక పంపిణీ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ ఉప్పరపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముని భాస్కర్ కుమార్తె స్మృతి వివాహానికి తుమ్మలగుంట చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్ల కరుణాకర్ రెడ్డి బుధవారం రూ. 25000 నగదు,వస్త్రాలు అందజేసి పెళ్ళికానుకను అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ముని భాస్కర్ పార్టీకి చేసిన సేవలు కొనియాడాతూ ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం పార్టీకి తీరని లోటని, ముని భాస్కర్ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా మేమంతా వారి కుటుంబ సభ్యులకు తోడుంటామని దొడ్ల కరుణాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్లపల్లి భాను కుమార్ రెడ్డి, శేఖర్, నవీన్ రాయల్, అయ్యప్ప, హరి, ఉమాపతి, ముఖేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వేలూరుని పరామర్శించిన పలువురు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి తండ్రి వేలూరు జనార్దన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ మేరకు శోక సంద్రంలో ఉన్న వేలూరు కుటుంబ సభ్యులను పెంచలకోన దేవస్థానం మాజీ అధ్యక్షులు తానంకి నానాజీ, దొరవారిసత్రం మండల ఎస్.సి.సె.ల్ అధ్యక్షులు జకరయ్య బుధవారం పరామర్శించారు.వేలూరు జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు.అనంతరం వేలూరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## కాణిపాకం వరసిద్ధుని రూ.3లక్షలు విరాళం

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గోసంరక్షణ ట్రస్టుకు 1,00,116, రూపాయలు,గోసంరక్షణ ట్రస్టు కు 100,116 రూపాయలు తెలంగాణా మిర్యాలగూడకి చెందిన గాడిపాటి వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులు, పచ్చిమ గోదావరి జిల్లా పె దపాడుకి చెందిన వేణు సత్యావతిలు నిత్య అన్నదనట్రస్టుకు 1,00,116 మెత్తం 3,003 48వేరు వేరుగా బుధవారం ఉదయం ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, చేతులమీదుగా అందజేశారు. తరువాత.అలయసంప్రదయా ప్రకారం విరాళధాతకు స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.